JAYABHERIDAILY.COM
తెలుగు దినపత్రిక
# ప్రభాత జయభేరి
ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
మేడ్చల్ - మల్కాజ్‌గిరి | శనివారం 08-11-2025
Medchal - Malkajgiri | Saturday 08-11-2025
jayabherinews
సంపుటి : 02 | సంచిక : 162 | పేజీలు : 8 | వెల : 5
Vol. 02 | Issue 162 | Pages : 8 | ₹: 5

విలేకర్లు కావలెను
మీకు జర్నలిజంలో ఆసక్తి ఉందా?
సమస్యల్ని ప్రశ్నించేందుకు సరైన అస్త్రం కోసం ఎదురు చూస్తున్నారా?
మీకు అవకాశం కల్పించేందుకు మేము సిద్ధంగా ఉన్నాం..!
ప్రభుత్వానికి ప్రజలకి మధ్య వారధిగా ఉంటూ..
డిజిటల్ మీడియా రంగంలో సరికొత్త హంగులతో మీ అరచేతిలో...
"జయభేరి" తెలుగు దినపత్రిక.. నీకో చక్కని వేదికగా నిలుస్తుంది...
9391 544 889
call me
jayabheripaper@gmail.com




## వీధికుక్కలపై సుప్రీంకోర్టు కఠిన ఆదేశాలు

**ఇకపై బౌబౌలు వినపడవ్..! కరవడాలూ కనపడవ్..! మై డియర్ డాగ్స్... ఇట్స్ టైమ్ టు వెకేట్ అంటూ సుప్రీంకోర్టు నుంచి ఆదేశాలు రావడంతో యాక్షన్ షురూ అయ్యింది. రోడ్డెక్కిన డాగ్ వెహికిల్స్... రోడ్లపై కుక్కలు కనపడకుండా చేస్తున్నాయ్. 8 వారాల్లో స్టేటస్ రిపోర్ట్ ఇవ్వాలన్న సుప్రీం ఆర్డర్స్‌తో ఇటు అధికారులూ వెరీ స్ట్రిక్ట్‌గా వ్యవహరిస్తున్నారు. మరి దేశవ్యాప్తంగా ఉన్న కుక్కలను షెల్టర్ హోమ్స్‌కు తరలించడం సాధ్యమేనా...?**

జయభేరి, న్యూఢిల్లీ:

దేశవ్యాప్తంగా వీధికుక్కలు, రహదారులపై తిరిగే పశువుల నియంత్రణపై సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. ముఖ్యంగా రైల్వే స్టేషన్లు, బస్టాండ్లు, ఆసుపత్రులు వంటి ప్రజా ప్రాంగణాల్లో కుక్కకాటు ఘటనలు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తూ... ఆయా ప్రాంతాలను వీధికుక్కల రహితంగా మార్చాలని ఆదేశాలు జారీ చేసింది. అన్ని రాష్ట్రాలూ ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని...ఆ డ్రైవ్‌పై 8 వారాల్లో స్టేటస్ రిపోర్ట్ అందించాలని సుప్రీం కోర్టు స్పష్టం చేసింది. వీధికుక్కలను పట్టుకున్న ప్రాంతాల్లో తిరిగి వదలొద్దని... సిబ్బంది ఎప్పటికప్పుడు తనిఖీలు చేయాలని సుప్రీం నుంచి కీలక ఆదేశాలందాయ్.

ఈ ఏడాది ఆగస్టు 11న, జస్టిస్ పార్దివాలా, ఆర్. మహదేవన్‌తో కూడిన ధర్మాసనం కుక్కల దాడులను సీరియస్‌గా తీసుకుంది. ఢిల్లీ, నోయిడా, ఘజియాబాద్, గురుగ్రామ్, ఫరీదాబాద్‌లో ఉన్న వీధికుక్కలను షెల్టర్ హోమ్‌లకే పరిమితం చేయాలని ఆదేశించింది. అయితే జంతు ప్రేమికులు కోర్టు తీర్పును నిరసిస్తూ... విషయాన్ని భారత ప్రధాన న్యాయమూర్తి దృష్టికి తీసుకెళ్లారు. దీంతో జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతా, జస్టిస్ ఎన్వీ అంజారియాలతో కూడిన ధర్మాసనం ఈ అంశంపై విచారణ చేపట్టింది. సంస్థాగత ప్రాంతాల్లో కుక్కకాటు కేసులు పెరిగిపోతుండటాన్ని తీవ్రంగా పరిగణించింది. ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని,

...మిగతాది 2 లో

## గోపినాధ్ ఆస్తులు.. రేవంత్, కేటీఆర్ మధ్య గొడవలు



జయభేరి, హైదరాబాద్, నవంబర్ 7 :

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ మరోమారు సంచలన ఆరోపణలు చేశారు. మాగంటి గోపీనాథ్ ఆస్తుల విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మాజీ మంత్రి కేటీఆర్ కన్నేశారని చెప్పారు. ఆస్తి పంపకాల్లో ఇద్దరి మధ్య గొడవలు వచ్చాయన్నారు. గోపీనాథ్ మరణంపై తల్లే అనుమానం వ్యక్తం చేస్తోందని అయినా ముఖ్యమంత్రిసహా కాంగ్రెస్ నేతలెవరూ స్పందించడం లేదని అన్నారు. సీఎంకు నిజంగా చిత్తశుద్ధి ఉంటే గోపీనాథ్ మరణంతోపాటు ఆస్తిపాస్తులపై సమగ్ర విచారణ జరిపించి వాస్తవాలు నిగ్గు తేల్చాలని డిమాండ్ చేశారు.బీజేపీ ఆఫీస్‌లో మీడియాతో మాట్లాడిన బండి సంజయ్ జూబ్లి హిల్స్ ఉపఎన్నికలో ఎన్నికల కమిషన్, పోలీసు అధికారులు నిష్పక్షపాతంగా వ్యవహరించడం లేదన్నారు. "కాంగ్రెస్, బీఆర్ఎస్‌కు ఈసీ, పోలీసులు, కొమ్ముకాస్తున్నారు. తెలంగాణలో అధికార, ప్రతిపక్షాలు

...మిగతాది 2 లో

## ఘనంగా వందేమాతరం 150 సంవత్సరాల వేడుకలు



జయభేరి, యాదగిరిగుట్ట:

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి ఆలయంలో ఘనంగా వందేమాతరం 150 సంవత్సరాల వేడుకలు జరిగాయి. శుక్రవారం కొండపైన దేవస్థానం ప్రధాన కార్యాలయం దగ్గర సామూహిక వందేమాతం గీతాలాపన చేశారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట ఆలయ ఈవో వెంకట్ రావు ఆలయ అధికారులు,అర్చకులు తదితరులు పాల్గొన్నారు. యాదగిరిగుట్ట పట్టణంలో ఏసీపీ శ్రీనివాస్ నాయుడు ఆధ్వర్యంలో వందేమాతం 150 సంవత్సరాల వేడుకలను ఘనంగా నిర్వహించారు. యాదగిరిగుట్ట పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయం నుంచి పాదాల వరకు విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించి వందేమాతరం గీతాలాపన చేశారు. ఈ కార్యక్రమంలో సీఐలు భాస్కర్, శంకర్ గౌడ్, పోలీసు సిబ్బంది, వివిధ పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# సీఎం రేవంత్ రెడ్డి ఒక బ్లాక్ మెయిలర్

- రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో చేసిందేమి లేక పథకాలు బంద్ పెడతానని ప్రజలను బెదిరిస్తున్నాడు. ప్రజాస్వామ్యంలో బెదిరింపులకు తావులేదు.
- రెండేళ్ల కాంగ్రెస్ అరాచక పాలనకు జూబ్లీహిల్స్ ప్రజలే న్యాయ నిర్ణేతలు.
- కాంగ్రెస్ చేసే బ్లాక్‌మెయిల్లను, ప్రలోభాలను తిప్పికొట్టండి. కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం చెప్పండి.
- మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు

జయభేరి, హైదరాబాద్ :

తెలంగాణ రాష్ట్రంలో హాట్ టాపిక్ అంశం జూబ్లీ హిల్స్ ఉప ఎన్నిక. జూబ్లీ హిల్స్ ఎన్నిక , జూబ్లీ హిల్స్ లో ఉండే 4 లక్షల ప్రజల భవిష్యత్ కాదు, నాలుగు కోట్ల ప్రజల భవిష్యత్ పై ఆధారపడి ఉంటుంది. జూబ్లీ హిల్స్ ప్రజలు ఇచ్చే తీర్పు రాష్ట్ర దశ, దిశా మారబోతోందని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. శుక్రవారం నాడు అయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి బ్రదర్స్ మాత్రమే సంతోషంగా ఉన్నారు. తెలంగాణ నాలుగు కోట్ల ప్రజలు ఇబ్బందుల్లో ఉన్నారు. కేసీఆర్ పాలనలో వికాసం, రేవంత్ రెడ్డి పాలనలో విధ్వంసం. జూబ్లీ హిల్స్ ఉప ఎన్నిక వికాసానికి , విద్వంసానికి మధ్య జరుగుతున్న ఎన్నిక. బిఆర్ఎస్ హయంలో 5,300 కోట్ల రూపాయలతో జూబ్లీ హిల్స్ లో అభివృద్ధి జరిగిందని అన్నారు. రేవంత్ రెడ్డి ఒక బ్లాక్ మెయిలర్. ఫీజు రీయింబర్స్ మెంట్ ఇవ్వడం లేదని, రెండేళ్ల నుంచి కాలేజ్ యాజమాన్యాలు కాళ్లకు చెప్పులు అరిగేలా తిరిగారు. కాలేజ్ యాజమాన్యాలను రేవంత్ రెడ్డి బెదిరిస్తున్నాడు. బిఆర్ఎస్ హయంలో 19 వేల కోట్ల రూపాయలు ఫీజు రీయింబర్స్ మెంట్ చెల్లించాము. ఆరోగ్య శ్రీ డబ్బులు చెల్లించలేక పోవడం వల్ల , ఆరోగ్య శ్రీ బంద్ పెట్టే పరిస్థితి వచ్చింది. హైడ్రా పేరుతో బట్టి విక్రమార్క ప్రెస్ మీట్ పెట్టడం, రేవంత్ రెడ్డి బ్లాక్ మెయిల్ చేయడం. ఉద్యోగుల సమస్యల పై ఉద్యోగ సంఘాలు నోరెత్తితే కేసులు పెడుతున్నారు. రెండేళ్లలో ఏం చేశారో జూబ్లీ హిల్స్ ప్రజలకు చెప్పి ఓట్లు అడగాలి. జూబ్లీ హిల్స్ ప్రజలను రేవంత్ రెడ్డి బెదిరిస్తున్నాడు. జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికలో రేవంత్ రెడ్డికి ఓటమి భయం పట్టుకుంది. రేవంత్ రెడ్డి అనే ఒక బ్లాక్ మెయిలర్ కు జూబ్లీ హిల్స్ ప్రజలు గుణపాఠం చెప్పాలి. కంటోన్మెంట్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అబద్ధపు హామీలు ఇచ్చి గెలిచింది. బిఆర్ఎస్

...మిగతాది 2 లో

## వరల్డ్ కప్ విజేతలకు సర్కార్ నజరానా

- సీఎం చంద్రబాబును కలిసిన శ్రీచరణి, మిథాలీ రాజ్
- ఇండియన్ ఉమెన్ క్రికెటర్ శ్రీచరణి, మాజీ కెప్టెన్ మిథాలి రాజ్ శుక్రవారం సీఎం క్యాంప్ కార్యాలయానికి వచ్చారు. ఎం చంద్రబాబును కలిసారు. క్యాంప్ కార్యాలయానికి వచ్చిన శ్రీచరణి, మిథాలి రాజ్కు మంత్రి నారా లోకేష్ స్వాగతం పలికారు. ఉమెన్ క్రికెట్ వరల్డ్ కప్ గెలుచుకున్నందుకు శ్రీచరణిని సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ అభినందించారు. శ్రీచరణి, మిథాలి రాజ్లతో సమావేశమైయారు.



జయభేరి, విజయవాడ, నవంబర్ 7 :

2025 వరల్‌డ్‌కప్‌లో విజయం సాధించిన జట్టులో ఉంటూ కీలక పాత్ర పోషించిన శ్రీచరణికి ఆంధ్రప్రదేశ్‌లోకి గ్రాండ్ వెల్కం లభించింది. ఆమె ప్రతిభను మెచ్చిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భారీ నజరానా ప్రకటించింది. ఆమెను స్ఫూర్తిగా తీసుకొని మరికొందరు క్రీడాకారులు ఛాంపియన్‌లుగా మారి దేశానికి ఖ్యాతిని తీసుకురావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆకాంక్షించారు. గ్రూప్1 ఉద్యోగం, ఇంటి స్థలం, రెండున్నర కోట్ల నగదు ఇవ్వాలని నిర్ణయించారు. ఉదయం గన్నవరం విమానాశ్రయంలో ఏసీఏ ఆధ్వర్యంలో శ్రీచరణికి ఘన ఘనస్వాగతం లభించింది. శ్రీచరణికి మహిళ మంత్రులు వంగలపూడి అనిత, సవిత, సంధ్య రాణి సాదరంగా ఆహ్వానించారు. ఆమెకు పుష్పగుచ్ఛం అందించి ఏసీఏ అధ్యక్షుడు కేశినేని శివనాథ్, సెక్రటరీ సానా

...మిగతాది 2 లో

# రాజకీయ సర్వేలు.. ఆడింది ఆట.. పాడింది పాట..

...మిగతాది 2 లో



## వందేమాతరం గీతం ఒక స్వప్నం.. ఒక సంకల్పం.. ఒక మంత్రం

- దేశమాత ఆరాధన, సాధన.. కొనియాడిన ప్రధాని నరేంద్ర మోడీ

జయభేరి, న్యూ ఢిల్లీ, నవంబర్ 7 :

వందేమాతరం గీతం ఒక స్వప్నం, ఒక సంకల్పం..ఒక మంత్రం, దేశమాత ఆరాధన, సాధన అని ప్రధాని నరేంద్ర మోడీ కొనియాడారు. వందేమాతరం.. మనల్ని పురాణ ఇతిహాసాల్లోకి తీసుకెళ్తుందని, భవిష్యత్తుకు సరికొత్త భరోసా ఇస్తుందని జోష్యం చెప్పారు.



## విద్యార్థుల మేధాశక్తి ఒక ప్రయోగశాల

- నిరంతర అభ్యాసమే విజయానికి మార్గం
- నైపుణ్యంతో మరింత బలం
- రాష్ట గవర్నర్ విష్ణు దేవ్ వర్మ

జయభేరి, కరీంనగర్:

శ్రద్ధ క్రమశిక్షణతో లక్ష్యసాధన భయం అలసటను అధికమించండి. శాతవాహన యూనివర్సిటీలో రెండో స్నాతకోత్సవంలో తెలంగాణ రాష్ట్ర గవర్నర్, ఛాన్స్ లర్ జిష్ణు దేవ్ వర్మ. నిరంతర అభ్యాసంతోనే విజయం సాధ్యమవుతుందని, శ్రద్ధ, క్రమశిక్షణతో లక్ష్యాన్ని చేరుకోవాలని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ విష్ణు దేవ్ వర్మ

...మిగతాది 2 లో



## ఇక పల్లె రోడ్లకు మహర్దశ

- ప్రజల చేతిలో పల్లె రహదారుల సమాచారం
- త్వరలో అందుబాటులోకి 'జియో రూరల్ రోడ్ మేనేజ్మెంట్ సిస్టం'
- సాస్కీ నిధులతో పల్లె పండగ 2.0
- క్షేత్ర స్థాయి పర్యటనలతో జల్ జీవన్ మిషన్, స్వమిత్వ పనుల పరిశీలన
- స్వచ్ఛ జలం.. గుంతలు లేని రోడ్ల నిర్మాణానికి ప్రథమ ప్రాధాన్యం

జయభేరి, విజయవాడ, నవంబర్ 7

పల్లె ప్రజలకు నాణ్యతతో కూడిన స్వచ్ఛమైన తాగునీటి సరఫరా, గుంతలు లేని రహదారులు

...మిగతాది 2 లో

▶▶ మొదటిపేజీ తరువాయి

## సీఎం రేవంత్ రెడ్డి ఒక బ్లాక్ మెయిలర్

ఒత్తిడితోనే ముస్లింలకు మంత్రి పదవి వచ్చింది. సినిమా వాళ్లని జైల్లో పెట్టిన రేవంత్ రెడ్డి, జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికలో ఓట్ల కోసం సినీ కార్మికులకు వంగి వంగి దండాలు పెడుతున్నాడని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అరాచకం వల్లనే పీజేఆర్ చనిపోయాడు. బిఆర్ఎస్ హయంలో 60 అడుగుల ఎన్టీఆర్ విగ్రహం ఖమ్మంలో పెట్టాము. లా అండ్ ఆర్డర్ బిఆర్ఎస్ హయంలో హైదరాబాద్ లో శాంతిభద్రతలు ఎంతో అద్భుతంగా ఉండేవి. ఇప్పుడు లా అండ్ ఆర్డర్ కుప్పకూలింది. రాష్ట్రంలో 198 మర్డర్ లు జరిగాయి. 12 శాతం మహిళల పట్ల నేరాలు పెరిగాయి. రేవంత్ రెడ్డి సచివాలయంకు వెళ్ళడు. రేవంత్ రెడ్డి పోలీస్ కమాండ్ కంట్రోల్ లో కూర్చొని కమిషన్ ల మీద రివ్యూ చేస్తున్నాడు. దేశంలో అట్టర్ ఫ్లాప్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. మంత్రులే రేవంత్ రెడ్డి మాట వినరు. జూబ్లీ హిల్స్ ఎన్నికలో బిజెపి, కాంగ్రెస్ ఒకటై పని చేస్తున్నారు. బిజెపికి ఉన్న 8 మంది ఎంపీలు కేంద్రం నుంచి రాష్ట్రానికి తెచ్చింది గుండు సున్నా. ప్రతిపక్ష పార్టీగా ప్రభుత్వాన్ని నిద్ర పోనివ్వడం లేదు. ఆరు గ్యారెంటీల పై నిలదీస్తున్నాము. గురుకుల పాఠశాలలో పిల్లలు పిట్టల్లా చనిపోతుంటే, మేము గురుకుల బాటపట్టి ప్రభుత్వాన్ని నిద్రలేపాము. మేము అధికారంలో ఉన్నప్పుడు పేదల కోసం పని చేశాము. ప్రతిపక్షంలో ప్రజల గొంతుకగా మాట్లాడుతున్నామని అన్నారు.

## వందేమాతరం గీతం ఒక స్వప్నం..

వందేమాతరం సామూహిక గీతాలాపన అద్భుత అనుభవమని, ఒకే లయ, స్వరం, భావంతో గీతాలాపన హృదయాన్ని స్పందింపజేస్తుందని తెలిపారు. నేటితో 'వందేమాతరం' గీతానికి 150 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఢిల్లీలో ఇందిరాగాంధీ స్టేడియంలో వందేమాతరం స్మారకోత్సవ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. "వందేమాతరం" 150వ స్మారకోత్సవం, సామూహిక గీతాలాపనలో కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్రమంత్రి షెకావత్, ఢిల్లీ సిఎం రేఖాగుప్తా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఢిల్లీలో పిఎం మోడీ ప్రసంగించారు. ఏడాది పొడువునా కార్యక్రమాలు నిర్వహించాలని కేంద్రం నిర్ణయం తీసుకుందని, వందేమాతరం 150 ఏళ్ల స్మారకోత్సవాలు జరుపుకుంటున్నామని తెలియజేశారు. వందేమాతరం స్మారకోత్సవాలు దేశ ప్రజలకు ప్రేరణ ఇస్తాయని, వందేమాతరం స్మారక స్టాంపు, నాణెం విడుదల చేశామని అన్నారు. ప్రతి గీతానికి ఒక మూల భావం, సందేశం ఉంటుందని, వందేమాతరం మూల భావం, సంకల్పం భారత్ అని మోడీ పేర్కొన్నారు. ప్రతి వ్యక్తి నిలదొక్కుకునే ప్రేరణగా నిలిచిందని, పూర్వీకులు భారత్ ను సాంస్కృతిక కేంద్రంగా తీర్చిదిద్దుతారని ప్రశంసించారు. భారత్ అనేక ఒడిదుడుకులు ఎదుర్కొని అమరత్వం పొందిందని, బంకించంద్ర ఆనంద మఠ్ ఉపన్యాసం మాత్రమే కాదని ఠాగూర్ చెప్పారని గుర్తు చేశారు. ఆనంద మఠ్ ఉపన్యాసం.. భారత్ స్వప్నం అని ఠాగూర్ చెప్పారని, ఆనందమఠ్ లో వందేమాతరం ప్రసంగం.. బంకించంద్ర భావాలు నిక్షిప్తమై ఉన్నాయని అన్నారు. ఆంగ్లేయుల పాలనలోనూ వందేమాతరం గీతం బందీగా లేదని, బానిసత్వపు రోజుల్లోనూ వందేమాతరం గీతం అమరత్వం పొందిందని హర్షం వ్యక్తం చేశారు. వందేమాతరం గీతాలాపన కోట్లమంది భారతీయుల్లో కొత్త శక్తిని రేకెత్తిస్తోందని, సాధించలేని సంకల్పం లేదని, మన భారతీయులు సాధించలేని లక్ష్యం లేదని మోడీ స్పష్టం చేశారు.


## విద్యార్థుల మేధాశక్తి ఒక ప్రయోగశాల

విద్యార్థులకు పిలుపునిచ్చారు. శాతవాహన యూనివర్సిటీ రెండవ స్నాతకోత్సవానికి తెలంగాణ గవర్నర్, ఛాన్సలర్ జిష్ణుదేవ్ వర్మ హాజరయ్యారు. 25 మందికి పీహెచ్డీ పట్టాలతో పాటు 2018 నుంచి 2023 వరకు ప్రతిభ కనబరిచిన 161 మంది విద్యార్థులకు బంగారు పతకాలు గవర్నర్ అందజేశారు. ఈ సందర్భంగా గవర్నర్ విష్ణుదేవ్ వర్మ విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడుతూ. క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం విద్యార్థులను విజయం దిశగా తీసుకెళుతుందని అన్నారు. విద్యార్థుల మేధాశక్తియే వారి ప్రయోగశాలగా అభివర్ణించారు. విద్యార్థుల ఆలోచనలు, శ్రమ, సృజనాత్మకత వారిని సమాజంలో ముందుకు తీసుకెళ్తాయని తెలిపారు. అవకాశం, సమానత్వం సృజనాత్మకతతో ఎదగాలని ఆకాంక్షించారు. విశ్వవిద్యాలయానికి విద్యా రంగాల్లో ,విద్యా ప్రమాణాలు నెలకొల్పాలని తెలిపారు. శాతవాహన విశ్వవిద్యాలయానికి న్యాక్, ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్ దిశగా అధ్యాపకులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి అని అన్నారు. విద్యారంగం బోర్డు, చాక్ పీస్ లకే మాత్రమే పరిమితం కావద్దు అని అన్నారు. ప్రస్తుతం విద్యా రంగం సాంకేతికతతో ముందుకు సాగుతుంది అని అన్నారు. డిజిటల్ లెర్నింగ్ భౌగోళిక అవరోధాలను అవకాశాల మధ్య వ్యత్యాసాలను చెరిపివేసిందని తెలిపారు. ప్రతీ విద్యార్థి నైపుణ్యం, నిరంతర అభ్యాసాలె విజయానికి దోహదం చేస్తాయని అన్నారు. ప్రపంచ విజ్ఞానాన్ని ఆహ్వానించాలని, ఆధునిక సాంకేతిక నైపుణ్యాలను అందిపుచుకోవాలి అని వివరించారు. తెలంగాణ మట్టి పరిమళాన్ని మరువవద్దని పిలుపునిచ్చారు. అందరూ సమానంగా జీవించే సమాజమే నిజమైన అభివృద్ధి అని తెలిపారు. ప్రతిభ ఎక్కడైనా వికసిస్తుందని, భయాన్ని, అలసటను అధికమించి ముందుకు సాగాలని అన్నారు. కృషితో ప్రతీ విద్యార్థి అభివృద్ధి సాధ్యమే అని అన్నారు. విద్యార్థి దశ నుండే సేవా మార్గాన్నిఅనుసరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సిలర్ జె.బి.రావు, శాతవాహన యూనివర్సిటీ వైస్ ఛాన్సిలర్ యు.ఉమేష్ కుమార్, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇక పల్లె రోడ్లకు మహర్దశ

అందుబాటులో ఉంచాలన్నదే తన ముందున్న ప్రధాన లక్ష్యమని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అన్నారు. తన ప్రతి అడుగూ ఆ దిశగానే ఉంటాయని తెలిపారు. జల్ జీవన్ మిషన్, పల్లె పండగ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పక్కాగా పాటించాలని స్పష్టం చేశారు. పల్లె రోడ్ల సమాచారం ప్రజలందరికీ అందుబాటులో ఉండేలా పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో త్వరలో సరికొత్త సాంకేతికతను ఆవిష్కరించబోతున్నట్టు తెలిపారు. 'జియో రూరల్ రోడ్ మేనేజ్మెంట్ సిస్టం' ద్వారా గ్రామీణ రోడ్ల పూర్తి సమాచారాన్ని ప్రతి ఒక్కరూ తెలుసుకునే సాంకేతికతను అందుబాటులోకి తీసుకురానున్నట్టు తెలిపారు. సాస్కీ నిధుల సాయంతో పల్లె పండగ 2.0ని ప్రారంభించేందుకు సిద్ధంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. మంగళగిరిలోని క్యాంపు కార్యాలయంలో పల్లె పండగ 2.0, అడవి తల్లి బాట పనుల పురోగతి, జల్ జీవన్ మిషన్, స్వమిత్ర పథకాలపై పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ, గ్రామీణ నీటి పారుదల శాఖ, ఇంజినీరింగ్ విభాగం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. నిధులు అందుబాటులో ఉన్నా పనుల్లో ఆశించిన స్థాయిలో పురోగతి లేకపోవడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. అడవి తల్లిబాట, జల్ జీవన్ మిషన్ పనులు వేగవంతంగా పూర్తి చేసేలా తక్షణం ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు. ప్రతి పనిని నిర్ణీత కాల వ్యవధిలో పూర్తి చేసేలా ఈ ప్రణాళికలు ఉండాలన్నారు. ఈ మేరకు యంత్రాంగానికి దిశానిర్దేశం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గ్రామీణ రహదారులన్నింటినీ జియో రూరల్ రోడ్ మేనేజ్మెంట్ సిస్టంకు అనుసంధానించే ప్రక్రియను వేగవంతం చేయాలి. మనం ప్రయాణం చేసే మార్గంలో రోడ్డు ఉందా? లేదా? ఉంటే ఎలా ఉంది? అనే వివరాలు ప్రజల చేతిలో అందుబాటులో ఉండే వ్యవస్థను తీసుకురావాలి. అసలు రాష్ట్రవ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల్లో ఎన్ని రహదారులు ఉన్నాయి? అవి ఎలా ఉన్నాయి? అనే వివరాలు కూడా ప్రతి ఒక్కరికీ తెలియాలి. కొత్త రహదారి నిర్మిస్తే అందుకు సంబంధించిన వివరాలు ఎప్పటికప్పుడు ప్రజలకు అందుబాటలోకి రావాలి. క్షేత్ర స్థాయిలో వాస్తవ పరిస్థితులను ఎప్పటికప్పుడు తెలుసుకొని, రహదారులను మెరుగుపరచుకునేలా ఈ సాంకేతికత ఉండాలన్నారు. ఈ విధంగా జియో రూరల్ రోడ్ మేనేజ్మెంట్ సిస్టంను త్వరితగతిన అభివృద్ధి చేయండి. అధునాతన సాంకేతికత సాయంతో ఆ విధమైన వ్యవస్థకు రూపకల్పన చేయండి. 48 గంటల్లో అందుకు సంబంధించి ఒక స్పష్టమైన యాక్షన్ ప్లాన్ సిద్ధం కావాలి. ఒక వర్కింగ్ గ్రూప్ రూపొందించి ఎప్పటికప్పుడు సమాచారాన్ని అందులో పొందుపరచాలని సూచించారు. గిరిజన గ్రామాల్లో చేపట్టిన అడవి తల్లిబాట పనుల్లో ఆశించిన స్థాయిలో పురోగతి కనబడడం లేదు. ఏజెన్సీ ప్రాంతాల్లో రోడ్ల నిర్మాణానికి సవాళ్లు ఎదుర్కోవాల్సి ఉంటుంది. పక్కా ప్రణాళికతో అన్నింటినీ అధిగమించాలి. కేంద్ర ప్రభుత్వం నుంచి పీఎం జన్మన్ పథకం కింద వచ్చే నిధులతోపాటు, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు, రాష్ట్ర ప్రభుత్వం సాయం మొత్తం కలిపి రూ.1,158 కోట్లు అందుబాటులో ఉన్నాయి. మొత్తం 761 గిరిజన గ్రామాలను అనుసంధానిస్తూ 662 రహదారులు నిర్మించాలన్న సంకల్పంతో పనులు ప్రారంభించాం. అడవి తల్లిబాట పనులను వేగవంతం చేయాలన్నారు. పల్లె పండగ 2.0 కోసం సాస్కీ నిధులు వినియోగించుకోవడంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులు ఆర్థిక శాఖతో సమన్వయం చేసుకుంటూ త్వరితగతిన నిధులు విడుదలయ్యేలా కృషి చేయాలి. తక్షణం పల్లె పండగ 2.0ని పట్టాలెక్కించేందుకు ఏర్పాట్లు చేయాలి.

# రాజకీయ సర్వేలు..
# ఆడింది ఆట.. పాడింది పాట..



ఇది ఎవరో అన్నది కాదు సాక్షాత్తు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి మీడియా సమావేశంలో పొలిటికల్ సర్వేలపై నేను ఎలాంటి కామెంట్ చెయ్యను అంటూనే ఏకంగా నగదు ఎవరిస్తే వారి పాటే పాడుతారు అంటూ గట్టిగా చురకలు అంటించారు. బిజెపి గులాబీ పార్టీలను ఏకంగా కడిగిపడేశారు సీఎం రేవంత్ రెడ్డి... బిజెపి పార్టీకి ఉప ఎన్నికల్లో కనీసం డిపాజిట్ కూడా రాదు అంటూ ఘాటు విమర్శలు చేశారు. ఎందుకంటే హిందువులు అని ఒక మతాన్ని అడ్డం పెట్టుకొని ఓట్లు రాబట్టుకోవడం మూర్ఖత్వం అంటూ ఒక ముఖ్యమంత్రిగా నేను హిందువుని అయినా ప్రతి మతాన్ని గౌరవిస్తాను అంటూ మీడియా సమావేశంలో చెప్పుకొచ్చిన సీఎం రేవంత్ రెడ్డి వాస్తవానికి సర్వేలపై ఘాటైన విమర్శలు చేశారు..

**ఎందుకు రాజకీయ సర్వేలు అవసరమా..!?**

ఎన్నికలు వస్తున్నాయని ఉద్దేశం రాగానే ఆయా రాజకీయ పార్టీలు సర్వేల మాయాజాలంలో పడిపోయి పూర్తిగా తమల తాము మర్చిపోయి డబ్బులు వృధా చేసుకుంటున్నాయి.. నిజానికి డబ్బులు ఎవరైతే ఇస్తారో వాళ్లకు అనుగుణంగానే సర్వేలు వస్తాయి కానీ దానికి వ్యతిరేకంగా ఎందుకు వస్తాయి అన్న ఆలోచన మరి వారికి ఎందుకు ఉండటం లేదు అర్థం కావటం లేదు.. నిజాయితీగా పని చేస్తే ప్రజలే తగిన రిపోర్టును ఓటుల ద్వారా తెలియజేస్తారు అన్న ముఖ్యమంత్రి మాటను ప్రతి ఒక్కరు ఏకీభవించాల్సిందే...నిజానికి రాజకీయ పార్టీలు రాజకీయ సర్వేలను నమ్ముకునే రోజులు ఇకపై చెల్లవు అంటూ కాంగ్రెస్ ప్రభుత్వంలోనే అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రాజెక్టులను నిర్మాణాలు రైతులను సినీ కార్మికులను ప్రతి ఒక్కరిని ఆదుకున్న చరిత్రకు కాంగ్రెస్ ఉందని మీడియా సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి చెప్పిన ప్రతి మాటను తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఆలోచించాలి. నిజానికి గత పది సంవత్సరాల్లో గులాబీ పార్టీ ప్రతి ఒక్క అభివృద్ధి పనుల్లో చేతివాటాన్ని చూపించిందని ఇలాంటివారు తనపై కామెంట్ చేయడం విడ్డూరంగా ఉందని సీఎం రేవంత్ రెడ్డి చెప్పిన మాటల్లో నిజము లేకపోలేదు.. వాస్తవానికి పొలిటికల్ సర్వేల మాయాజాలంలో ఎన్నో అవకతవకలు జరుగుతున్నప్పటికీ ఒక్కొక్క చోట నిజమైన మరొకచోట అది విఫలమయ్యే అవకాశాలు మెండు ఉన్నాయి.. సమాజానికి ఒక మంచి సందేశాన్ని అందించాల్సిన పొలిటికల్ సర్వేలు పూర్తిగా ఆర్థిక అవసరాల కోసమే సాగుతున్నట్టుగా పొలిటికల్ రిపోర్టులను ఆయా రాజకీయ నాయకులకు తగ్గట్టుగానే అందిస్తూ గుడ్డిలో మెల్ల అన్నట్టుగా సర్వేలను తమకు ఇష్టం వచ్చినట్టు ఇస్తే రేపు సమాజంలో తీర్పు ప్రజలు వేరే తీరుగా ఇస్తే నాలుగో పిల్లలుగా ఉన్న మీడియా ఏం సమాధానం చెప్పాలి!? కచ్చితంగా మీడియా ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉండే విధంగా మీడియా తన పాత్ర పోషించాలని ముఖ్యమంత్రి అన్న మాటలపై సర్వత్ర ఆసక్తి నెలకొంది.. ఈ సందర్భంగా జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో భాగంగా ఈసారి ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి అవకాశం ఇయ్యండి కచ్చితంగా అభివృద్ధి సంక్షేమం చేస్తాను అంటూ ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి మీడియా సమావేశంలో బిజెపి పార్టీపై గులాబీ పార్టీపై గట్టిగా చురకలు అందించారు. ఎవరు గంజాయి బ్యాచ్ నడుపుతున్నారు ఎవరు సచివాలయానికి రాకుండా పాలన చేశారు ప్రజలే ఆలోచించుకోవాలి అన్న సీఎం మాటలను తెలంగాణ ప్రజలు ఆలోచించాలి. గులాబీ పార్టీని హరీష్ రావు తన వైపు తిప్పుకునేలా అందరిని బయటకు వెళ్ళగొట్టే పనిలో ఉన్నారని హరీష్ రావు పై మండిపడ్డారు.. ముఖ్యంగా పొలిటికల్ సర్వేలను చేయించుకుంటున్న ప్రతి ఒక్కరు కాస్త ఆలోచించాల్సిన విషయమే మరి...



✍ కడారి శ్రీనివాస్
జయభేరి సీనియర్ జర్నలిస్ట్,
98489 62799
కవి రచయిత, గాయకుడు,
తెలంగాణ ఉద్యమకారుడు,
గిడుగు రామ్మూర్తి అవార్డు గ్రహీత

## వరల్డ్ కప్ విజేతలకు సర్కార్ నజరానా

సతీష్ బాబు, ట్రెజరర్ దండమూడి శ్రీనివాస్, శాప్ చైర్మన్ ఎ.రవినాయుడు అభినందనలు తెలిపారు. ఉమెన్ వరల్డ్ కప్ విజయంలో ఆంధ్ర అమ్మాయి శ్రీచరణి కీలకపాత్ర పోషించటం రాష్ట్ర ప్రజలకు ఎంతో గర్వ కారణమని ఏసీఏ ప్రెసిడెంట్ కేశినేని శివనాథ్ అభిప్రాయపడ్డారు. ఆమెకు స్వాగతం పలికేందుకు అభిమానులు కూడా ఎయిర్‌పోర్ట్ కు చేరుకున్నారు. గన్నవరం నుంచి శ్రీచరణిని ఉండవల్లిలోని నివాసంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, నారా లోకేష్ నివాసానికి తీసుకెళ్లారు. అక్కడ ఆమెకు అత్యున్నతస్థాయిలో గౌరవం లభించింది. ఆమె ప్రతిభను చంద్రబాబు, లోకేష్ కితాబు ఇచ్చారు. అనంతం మంగళగిరి క్రికెట్ స్టేడియంలో ఏ.సి. ఏ ఆధ్వర్యంలో శ్రీ చరణి మీడియా సమావేశం నిర్వహించారు. "ఏసీఏ నాకు అన్ని విధాలుగా తోడుగా నిలిచింది. ప్రభుత్వం గ్రూప్ 1 జాబ్ ఇస్తామని సీఎం చెప్పారు. 2.5 కోట్ల నగదు , కడపలో స్థలం ఇస్తామని సీఎం చెప్పారు. మోడీతో సమావేశం జరిగినప్పుడు మరింత ముందుకు ఎలా వెళ్ళాలనే విషయం చెప్పారు." అని అన్నారు. అందరి అభిమానం చూస్తుంటే చాలా సంతోషంగా ఉందన్నారు శ్రీచరణి. "నాకు కుటుంబం నుంచి చక్కటి ప్రోత్సాహం ఉంది.. మా మామ నన్ను క్రికెట్ ఆడిరచేవారు. నేను ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్‌లో శిక్షణ పొందాను. ఇది మొదటి అడుగు మాత్రమే. ముందు చాలా ఉంది. సీఎంను కలిసినప్పుడు చరణికి క్రికెట్‌పై మరింత దృష్టి పెట్టాలని చెప్పారని ఏసీఏ ప్రెసిడెంట్ కేశినేని శివనాథ్ తెలిపారు. "ఏసీఏ తరపున అన్ని సదుపాయాలు ఆటగాళ్లకు కల్పిస్తున్నాం. చరణి పేరుని విశాఖ స్టేడియంలో ఒక వింగ్‌కు పేరు పెడుతాం. మహిళా క్రికెటర్ అకాడమి త్వరలో ప్రారంభిస్తాం. మహిళా క్రీడాకారులను ప్రోత్సహించే విధంగా అవార్డ్స్ కూడా ఇస్తాం." అని ప్రకటించారు.

## వీధికుక్కలపై సుప్రీంకోర్టు కఠిన ఆదేశాలు

సంబంధిత అధికారులు సమన్వయంతో ఒక జాయింట్ డ్రైవ్ నిర్వహించి, అన్ని ప్రాంతాల్లోని వీధికుక్కలను పట్టుకోవాలని స్పష్టం చేసింది. అదేవిధంగా... జాతీయ, రాష్ట్ర రహదారులపై విచ్చలవిడిగా తిరుగుతున్న పశువుల వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని ధర్మాసనం అభిప్రాయపడింది. తక్షణమే చర్యలు చేపట్టి, రోడ్లపై ఉన్న పశువులను పట్టుకుని, వాటిని షెల్టర్ హోమ్‌లకు తరలించాలని ఆదేశించింది. వాటికి అవసరమైన సంరక్షణ, వసతులు కల్పించాలని సూచించింది. ఈ ఆదేశాలను రాష్ట్ర ప్రభుత్వాలతో పాటు NHAI కచ్చితంగా అమలు చేయాలని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. కుక్కకాటుతో ప్రపంచవ్యాప్తంగా భారతదేశ ప్రతిష్ట దిగజారుతోందని సుప్రీం అభిప్రాయపడింది. ఇప్పటి నుంచైనా రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహించొద్దని ఆగ్రహం వ్యక్తం చేసింది. స్పెషల్ డ్రైవ్‌ను ప్రభుత్వాలు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని... 8 వారాల్లో కుక్కలన్నింటిని షెల్టర్ హోమ్స్‌కు తరలించేలా చర్యలు తీసుకోవాలని సూచించింది. సో... అసలు వీధికుక్కలే లేకుండా చేయాలన్న ఈ స్పెషల్ డ్రైవ్ ఏమేర సక్సెస్ అవుతుందన్నది చూడాలి..!

## గోపినాథ్ ఆస్తులు..

కలిసి పని చేస్తున్నాయి. కూడబలుక్కునే తిట్టుకుంటున్నారు. మేం ప్రచార సభలకు అనుమతి కోసం దరఖాస్తు చేస్తే జాప్యం చేస్తూ చివరి నిమిషంలో రద్దు చేస్తున్నారు. రహమత్ నగర్‌లో సాయంత్రం సభకు పర్మిషన్ ఇవ్వాలని ఈనెల 4న దరఖాస్తు చేసుకున్నాం. నిన్నటిదాకా దీనిపై స్పందించలేదు. కానీ పొద్దున ఫోన్ చేసి అనుమతి ఇవ్వడం లేదని, వేరేచోట పెట్టుకోవాలని చెబుతున్నారు. మేం ఎక్కడ సభ పెట్టుకోవాలో కూడా వాళ్లే మాకు చెబుతున్నారంటే ఏమనాలి?. కాంగ్రెస్, బీఆర్ఎస్‌కు ఎక్కడ అడిగితే అక్కడ మీటింగ్‌కు అనుమతి ఇస్తున్నారు. చివరి నిమిషంలో ఎక్కడైనా అనుమతి ఇచ్చినా కండీషన్లు పెడుతున్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్‌కు డీజేలు పెట్టుకోవడానికి, హంగామా చేయడానికి మాత్రం అనుమతి ఇస్తారు. ఇదేం ద్వంద్వ వైఖరి?. బీజేపీ సభలకు అనుమతిస్తే... ఒక వర్గం ఓట్లు రావనే భయం కాంగ్రెస్, బీఆర్ఎస్‌కు పట్టుకుంది. ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో రెండు సీట్లను బీజేపీ గెలుచుకుంది. జూబ్లిహిల్స్‌లో బీజేపీ గెలవకూడదనే కుట్రతోనే మా సభలకు అనుమతి ఇవ్వడం లేదు. దొంగ సర్వేల పేరుతో బీజేపీ పోటీలో లేదంటూ తప్పుడు ప్రచారం చేయిస్తున్నారు." అని ఆరోపించారు. ప్రజల ఆలోచన మాత్రం కాంగ్రెస్, బీఆర్ఎస్‌కు గుణపాఠం చెప్పాలని ఉందన్నారు బండి సంజయ్. ఈ విషయం తెలిసే కాంగ్రెస్ పార్టీ ముస్లింల మెప్పు పొందేందుకు యత్నిస్తోంది. జూబ్లిహిల్స్ ఎన్నికల్లో బీజేపీ వర్సెస్ ఇండియన్ ముస్లిం కాంగ్రెస్ మధ్యే పోటీ అన్నారు. కాంగ్రెస్‌కు ముస్లిం ఓట్లు కోసం మాత్రమే యత్నిస్తోంది. హిందువులంతా సత్తా ఏంటో చూపించాలన్నారు. "బీఆర్ఎస్ పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ ముందే చేతులెత్తేసింది. జూబ్లిహిల్స్ ప్రజలారా... అభివృద్ధి కావాలా? అరాచక కావాలా? తేల్చుకోండి. కాంగ్రెస్ గెలిస్తే మజ్లిస్ గెలిచినట్లే...అరాచకాలు, అక్రమాలకు తావిచ్చినట్లే. సీఎం రేవంత్ రెడ్డి ఓట్ల కోసం దిగజారి మాట్లాడుతున్నారు. కాంగ్రెస్ అంటేనే ముస్లింలు అని చెబుతున్నారు. దేశ జవాన్లను అవమానించేలా, హేళన చేసేలా మాట్లాడారు. మాగంటి గోపీనాథ్ మరణం విషయంలో ఆయన తల్లిని మానసిక క్షోభకు గురి చేశారు. కన్న కొడుకును కూడా కొడుకు గోపీనాథ్ ముఖం చూడనీయకుండా చేయడంపై అనేక అనుమానాలున్నాయి. నా కొడుకు మరణం ఒక మిస్టరీ అని గోపీనాథ్ తల్లే చెబుతోంది. అసలు గోపీనాథ్ చనిపోయింది ఎప్పుడు? ముందే చనిపోయారని చెబుతున్నారు. ఎవరి కోసమే ఆపారని చెబుతున్నారు." సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. గోపీనాథ్ మరణంపై సమగ్ర విచారణ జరపాలని సంజయ్ అన్నారు. "గోపీనాథ్ కుటుంబ సభ్యులు, ఆసుపత్రి యాజమాన్యం స్టేట్‌మెంట్లను రికార్డు చేయాలి. తన తండ్రిని చూడటానికి రావొద్దంటూ బీఆర్ఎస్ నేత మాజీ మంత్రి పువ్వాడ అజయ్ బెదిరించినట్లు గోపీనాథ్ కొడుకే ఆరోపించారు.

# శ్వాసకు.. ఆయుష్షుకూ ఉన్న సంబంధం..!?




మనిషి నిముషానికి 15 సార్లు శ్వాస తీస్తాడు. 100 నుండి 120 సం.. బ్రతుకుతాడు. తాబేలు 3 సార్లు శ్వాస తీస్తుంది... 500 సం. లు బ్రతుకుతుంది. ఐతే శ్వాస లు తగ్గించడం వలన ఆయుష్షు ఎలా పెరుగుతుంది....? దీనిని నేను స శాస్త్రీయంగా వివరిస్తాను.... అప్పుడు ప్రాణాయామం యొక్క శక్తి, గొప్పదనం ఏమిటో అందరికీ తెలుస్తుంది.

మన శరీరం కోట్ల కణాల కలయిక వలన ఏర్పడింది. ఒక గ్రామ్ మానవ మాంసంలో కోటానుకోట్ల కణాలు ఉంటాయి. వీటినే సెల్స్ అంటాం. ఈ ప్రతి కణం లోనూ మైతోకాన్డ్రియా (హరిత రేణువు) అనే ప్రత్యేక కణ వ్యవస్థ ఉంటుంది. ఈ మైతోకాన్డ్రియా మనం శ్వాస తీసుకున్నప్పుడు గాలిలో ఆక్సిజన్ ను తీసుకుని మండిస్తుంది. దీనిద్వారా ఉష్ణం జనిస్తుంది. ఈ ఉష్ణమే మనం ప్రాణాలతో ఉండటానికి కావలసిన ఉష్ణ ప్రాణ శక్తి. ఇలా శరీరంలోని కాలి గోరు నుండి తల వెంట్రుకలు చివరవరకూ ఉన్న ప్రతి కణంలోనూ ఉష్ణం జనిస్తున్నది. ఇలా ఒక్కొక్క కణం నిముషానిక్ 15 సార్లు ఉష్ణాన్ని జనింపజేస్తుంది. ఎందుకంటే మనం నిముషానికి 15 సార్లు శ్వాస తీసుకుంటాం కాబట్టి. ఇలాంటి కణం 3 రోజులు ఏకధాటిగా పని చేసి తరువాత ఉష్ణాన్ని పట్టించే సామర్థ్యం కోల్పోయి మరణిస్తుంది. ఇలాంటి మృత కణాలు మలినాల రూపంలో శరీరంలోంచి బయటకు వెళ్లిపోతాయి. ఎప్పుడైతే ఒక మృత కణం బయటికి వెళ్లిందో...ఆ స్థలంలో ఒక కొత్త కణం మనం తీసుకొనే ఆహారం ద్వారా తయారవుతుంది... ఉదాహరణకు మన గుండెలో 1000 మృత కణాలు తయారయ్యాయి అనుకుంటే...ఆ కణాలన్నీ విసర్జన, ఉమ్మి, మూత్రం ద్వారా బయటికి వెళ్ళిపోయి గుండెలో ఖాళీ ఏర్పడినప్పుడు మాత్రమే ఆ స్థలంలో కణాలు తయారవుతాయి. పాత వాటిని ఖాళీ చేస్తేనే... కొత్తవి రాగల్గుతాయి. అందుకే ప్రతిదినం మన విసర్జన క్రియ అతి ముఖ్యమైనది. ఎవరైతే మాల విసర్జన సరిగా చెయ్యరో... వారి శరీరం నిండా ఈ మృత కణాలు (toxins) నిండిపోయి... సరిగా ఉష్ణం జనించక... తీవ్ర రోగాల బారిన పడతారు... కనుక ఈ టాక్సిన్ లను... బయటికి పంపే డిటాక్సిఫీకేషన్ (విసర్జన) చాలా ముఖ్యం.

ఒక కణం 15 సార్లు ఉష్ణాన్ని ఉత్పత్తి చేస్తే 3 రోజులు జీవిస్తుంది. అదే కణం 14 సార్లు ఉష్ణాన్ని ఉత్పత్తి చేస్తే 5 రోజులు జీవిస్తుంది...13 సార్లు ఉష్ణాన్ని ఉత్పత్తి చేస్తే... 7 రోజులు జీవిస్తుంది... ఈ విధంగా మనం శ్వాసల సంఖ్యను తగ్గించే కొద్దీ మన కణాలు పనిచేసే కాలం పెరుగుతుంది. ఎలా ఐతే ఒక యంత్రం దగ్గర ఎక్కువ పనిచేయిస్తే...త్వరగా పాడైపోతుంది... పని తగ్గిస్తే ఎక్కువ రోజులు పనిచేస్తుందో.. అలాగే ఈ కణాలు కూడా. భారతీయ యోగులు... కణం యొక్క జీవిత కాలాన్ని 3 నుండి 21 రోజుల వరకు పెంచి 2100 సంవత్సరాలు కూడా జీవించగలిగారు. మనం శ్వాసను ఎక్కువ తీసుకునేకొద్దీ... శరీరంలోని ప్రతీ కణంపై తీవ్ర పని ఒత్తిడి పడి... ఆ కణం త్వరగా పాడైపోతుంది. ప్రాణ యామ సాధన ద్వారా శ్వాసల సంఖ్యను తగ్గించి కణాల పనిరోజులని పెంచగల్గితే... మన శరీరం లోని ప్రతి అవయం మరికొన్ని రోజులు ఎక్కువగా పనిచేస్తుంది. ఎందుకంటే...అవయవాలు అంటే కణాల సముదాయమే. ఇలా మనలోని ప్రతీ అవయవం యొక్క ఆయుష్షు పెరిగితే... మన ఆయుష్షు కూడా పెరిగినట్టే కదా. మనం ఒక్క శ్వాసను తవగించ గల్గితే 20 సంవత్సరాల ఆయుష్షును పెంచుకోవచ్చు... యోగులు ఈ శ్వాసల సంఖ్యను గణించడం ద్వారానే... తాము ఈరోజు మరణించేదీ... ముందే చెబుతారు. కానీ ఒక్క శ్వాసను తగ్గించడం అనేది అంత సామాన్య విషయం కాదు... ప్రాణ యామం చెయ్యడం ముఖ్యం కాదు. ఏ ప్రాణం యామం తర్వాత ఏ ప్రాణాయామం చెయ్యాలి? అన్న సీక్వెన్స్ చాలా ముఖ్యం. తిరుమల కృష్ణమాచార్య లాంటి యోగులు ప్రాణాయామం , యోగ సీక్వెన్స్ లను తయారు చేశారు. పతంజలి అష్టాంగ యోగం నందు ఈ క్రమ పద్ధతి వివరం గా ఉంది. కానీ దాదాపు ఏ కొద్దిమంది కి మాత్రమే ఈ సీక్వెన్స్ గురించి తెలుసు. శంభాల 360 అప్డేట్ క్రమబద్ధీకరణతో కూడిన. ప్రాణాయామమే గొప్ప ఫలితాలనిస్తుంది.



✍ Dr. హరి హర నాద రాజు
శంబాలా 360 సొల్యుషన్స్
9177 445 591
www.shambala360solutions.com

# ఆలయ కొండపైన ప్రాంతాలను పరిశీలించి అధికారులు


- భక్తులతో అడిగి తెలుసుకున్న ఆలయ ఈవో వెంకట్ రావు

జయభేరి, యాదగిరిగుట్ట, నవంబర్ 07:





శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి ఆలయ కొండపైన అన్ని విభాగాలను యాదగిరిగుట్ట ఆలయ ఈవో వెంకట్ రావు పరిశీలించారు. గురువారం ఆలయ మాఢవీధులు, ఆలయ పరిసరాలు, శివాలయం, మెట్ల మార్గం, కొండపైన పుష్కరిణి, ప్రసాద విక్రయ కేంద్రం తదితర ప్రాంతాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ధర్మ దర్శనం క్యూలైన్ లో భక్తులతో మాట్లాడి సదుపాయాలపై తెలుసుకున్నారు. భక్తులకు నిరంతరం ఉచిత ప్రసాద వితరణను పరిశీలించి ప్రతి భక్తుడికి ప్రసాదం అందజేయాలని ఆదేశించారు. పులిహోర నాణ్యతను మరింత పెంచి నాణ్యమైన ప్రసాదాన్ని భక్తుడికి అందే విధంగా చూడాలన్నారు. కార్తీకమాసం సందర్భంగా శివాలయంలో భక్తుల రద్దీని పరిశీలించారు. రానున్న సోమవారం, మాస శివరాత్రి, ఏకాదశి రోజులలో శివాలయం దగ్గర ఉచిత ప్రసాదాన్ని పంపిణీ చేయాలని ఆదేశించారు. పుష్కరిణి స్థాన సంకల్పానికి సంబంధించి సూచిక బోర్డు ఏర్పాటు చేయాలని, భక్తులు ప్రత్యేక సిబ్బంది అందుబాటులో ఉండే విధంగా చూడాలన్నారు. ప్రసాదం తయారీ, కౌంటర్ ను పరిశీలించిన ఆయన భక్తుల రద్దీ అనుగుణంగా ముందస్తుగానే ప్రసాదం సిద్ధం చేయాలని ఆదేశంచారు. కొబ్బరికాయల దుకాణం, కార్తీక దీపం స్టాల్స్, ఎమ్మార్పీ రేట్లను ఆయన పరిశీలించారు. నిర్ణీత ధరలకే కొబ్బరికాయలు అమ్మాలని లేదంటే టెండర్లు రద్దు చేస్తామని హెచ్చరించారు. ఆయన వెంట ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జె.దయాకర్ రెడ్డి, ఇంచార్జి డీఈవో కె. కృష్ణ, ఏఈవోలు నవీన్ కుమార్ మహేష్, శంకర్ నాయక్, ఎస్పీఎఫ్ ఆర్ ఐ శేషగిరి తదితరులు పాల్గొన్నారు.



# అబ్కారీ ఆదాయమే 6500 కోట్లు

జయభేరి, హైదరాబాద్, నవంబర్ 7 :

తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్ శాఖకు అక్టోబర్ నెల కాసుల వర్షాన్ని కురిపించింది. ఒకవైపు పండగల వేళ.. భారీగా మద్యం విక్రయాలు జరగడంతోపాటు.. మరోవైపు కొత్త మద్యం షాప్‌ల కోసం టెండర్లు పిలవడంతో భారీగా ఆదాయం సమకూరింది. గతంతో పోల్చితే ఈ ఏడాది అక్టోబర్‌లో రాష్ట్ర ఖజానాకు భారీగా డబ్బులు వచ్చినట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ అక్టోబర్‌లో ఆదాయం రావడం ఎక్సైజ్ శాఖ అధికారులను కూడా ఆశ్చర్యానికి గురి చేస్తోంది.రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు ఊపునిస్తూ.. ఎక్సైజ్ శాఖ రికార్డు స్థాయిలో అక్టోబర్ నెలలో ఆదాయాన్ని నమోదు చేసింది. కేవలం ఒకే ఒక్క నెలలో ఏకంగా రూ.6,348 కోట్ల భారీ ఆదాయం ప్రభుత్వ ఖజానాలో జమ ~~అయింది. కొత్త మద్యం పాలసీ అమలు చేయడంతోపాటు.. అక్టో~~బర్ నెలలో పండుగల సీజన్ కలయికతో ఈ అద్భుతమైన వృద్ధి సాధ్యమైందని అధికారులు తెలిపారు. ఇక ఎక్సైజ్ శాఖకు వచ్చిన ఈ మొత్తం ఆదాయంలో దాదాపు సగం వాటా కొత్త మద్యం పాలసీ మార్పుల ద్వారానే వచ్చిందని సంబంధిత వర్గాల ద్వారా తెలుస్తోంది. మరోవైపు.. తెలంగాణలో మొత్తం 2,620 మద్యం దుకాణాలకు 2 ఏళ్ల కాలానికి కొత్త లైసెన్సులు ఇచ్చే ప్రక్రియలో భాగంగా దరఖాస్తులను ఆహ్వానించగా.. భారీగా స్పందన లభించింది. గతంలో మద్యం దుకాణాలకు దరఖాస్తు చేసుకునేందుకు ఒక్కో షాప్ కోసం రూ.2 లక్షల దరఖాస్తు ఫీజు వసూలు చేసేవారు. అయితే ఈ మొత్తాన్ని వెనక్కి ఇచ్చేవారు కాదు. అయితే ఈసారి రేవంత్ రెడ్డి ప్రభుత్వం దరఖాస్తు ఫీజును రూ.2 లక్షల నుంచి రూ.3 లక్షలకు పెంచింది. ఫీజును భారీగా పెంచినా.. మద్యం దుకాణాల లైసెన్సుల కోసం 95,628 మంది దరఖాస్తు చేసుకోవడం గమనార్హం. కేవలం మద్యం దుకాణాల దరఖాస్తుల ద్వారానే ఎక్సైజ్ శాఖకు రూ.2,868.8 కోట్ల ఆదాయం సమకూరింది. ఇక లాటరీలో మద్యం షాపులు దక్కించుకున్న వ్యాపారులు తొలి విడతలో లైసెన్స్ ఫీజులో ఆరో వంతు మొత్తాన్ని అడ్వాన్స్‌గా చెల్లించగా.. అదనంగా మరో రూ.313 కోట్లు ప్రభుత్వానికి అందాయి. దీంతో లైసెన్సుల ప్రక్రియ ద్వారా వచ్చిన మొత్తం రూ.3,180 కోట్లు అని లెక్క తేలిందిమరోవైపు.. అక్టోబర్ నెలలో బతుకమ్మ, దసరా వంటి వరుస పండుగలు.. జాతరలు ఉండటంతో మద్యం అమ్మకాలు గణనీయంగా పెరిగాయి. ఇక అక్టోబర్ నెలలో మద్యం అమ్మకాల ద్వారా రూ.3,168 కోట్ల ఆదాయం తెలంగాణ ఎక్సైజ్ శాఖకు సమకూరింది. గతేడాది అక్టోబర్‌లో మద్యం అమ్మకాల ద్వారా రూ.2,987 కోట్లు రాగా.. ఈసారి ఆ రికార్డును అధిగమించడం గమనార్హం.ఈ రెండు ప్రధాన వనరుల నుంచి వచ్చిన రూ.6,348 కోట్ల భారీ ఆదాయంతో రాష్ట్ర ప్రభుత్వ ఖజానాకు భారీ ఊరట లభించినట్లయింది. ఈ అదనపు ఆదాయం కారణంగా పెండింగ్‌లో ఉన్న బిల్లులు త్వరగా మంజూరవుతాయని మద్యం సరఫరాదారులు, కాంట్రాక్టర్లు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# వికలాంగుల చట్టాలను నిర్వీర్యం చేస్తున్న కేంద్రంపైన పోరాడాలి

జయభేరి, యాదగిరిగుట్ట:



వికలాంగుల చట్టాలను నిర్వీర్యం చేస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాలపైన పోరాడాలని ఎన్ పిఆర్డీ రాష్ట్ర అధ్యక్షుడు కె.వెంకట్, ప్రధాన కార్యదర్శి ఎం.అడివయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం యాదగిరిగుట్టలో జిల్లా అధ్యక్షుడు సుర్పంగ ప్రకాష్ అధ్యక్షతన యాదాద్రి భువనగిరి జిల్లా విస్తృత స్థాయి సమావేశంలో జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వికలాంగుల చట్టాలు,సంక్షేమ పథకాలపైన ఫిబ్రవరి 20 నుంచి 22 వరకు యాదగిరిగుట్టలో రాష్ట్ర సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఒకే దేశం ఒకే ఎన్నిక గురించి మాట్లాడుతున్న మోడీ ఒకే పెన్షన్ కోసం ఎందుకు మాట్లాడడం లేదన్నారు. భారత దేశంలో వికలాంగులు అనేక సమస్యలతో సతమతమవుతుంటే కేంద్రం ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. వికలాంగుల పట్ల కొనసాగుతున్న వివక్షత, అనమానలను నిర్మూలించేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలోని వికలాంగుల సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలకు సిద్ధం కావాలన్నారు. ఈ సమావేశంలో బి. స్వామి, వనం ఉపేందర్, పాముకుంట్ల చందు,కె.లలిత, పిట్ట శ్యాంసుందర్,గడ్డం యాదగిరి, సంజీవ శంకర్, అంజయ్య, పిట్ట శ్రీనివాస్ రెడ్డి, అనసూయ, బానోతు హరి, ఎర్రవెల్లి నగేష్,మంజుల, లింగనాయక్,చందు, రాయరాల సత్యనారాయణ, హరిబాబు, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# నష్టం ఎంత వరకు జరిగిందో ప్రజలు తెలియజేయాలి

జయభేరి, యాదగిరిగుట్ట:



యాదగిరిగుట్ట మున్సిపల్ కార్యాలయంలో కుట్ర కోణంతోనే చోరీ జరిగిందని, ఇందుకు సంబంధించిన విషయాలు బహిరంగంగా ప్రజలు తెలియజేయాలని సీపీఐ నేతలు డిమాండ్ చేశారు. శుక్రవాయం మున్సిపల్ కమిషనర్ లింగస్వామికి సీపీఐ నేతలు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు పేరబోయిన మహేందర్, మున్సిపల్ శాఖ కార్యదర్శి బబ్బూరి శ్రీధర్ మాట్లాడుతూ.. కార్యాలయంలో కుట్ర కోణంతోనే చేసినట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయని, ప్రజలకు చోరీపై అనుమానాలున్నాయన్నారు. మున్సిపల్ కార్యాలయంలోని ప్రతి వస్తువులు ప్రజలు కట్టిన ట్యాక్స్ ద్వారా కొనుగోలు చేసిందే కాబట్టి రికార్డులకు సంబంధించిన విషయాలు, నష్టం ఎంత వరకు జరిగిందో ప్రజలు తెలియజేయాలని కోరారు. అంతేకాకుండా అమృత్ కింద వేసే పైఫ్ లైన్ ను ఇష్టమొచ్చినట్లు వేస్తున్నారని, సీసీ రోడ్లను బ్రేక్ చేసి మూడు ఫీట్లలోతు వేయాల్సిన పైప్ లను ఫీటన్నర మాత్రమే వేస్తున్నారన్నారు. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు కలుగుతుందని, ఇప్పటి వరకు సీసీ రోడ్డును బ్రేక్ చేసిన చోట్ల వెంటనే ప్యాచ్ వర్క్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నేతలు పేరబోయిన పెంటయ్య, పేరబోయిన బంగారి, గోరేటి రాములు, గోపగాని రాజు, ఆరె పుష్ప, తుమ్మల ఇస్తార్ తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటా..

- చల్లా ధర్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే

జయభేరి, పరకాల, నవంబర్ 07:



కార్యకర్తలను కంటికిరెప్పలా కాపాడుకుంటానని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు.

శుక్రవారం పరకాల నియోజకవర్గం లోని సంగెం మండలం మొండ్రాయి, నర్సానగర్ గ్రామాలలో ఇటీవలే వివిధ కారణాలతో మృతి చెందిన ఇండ్ల మల్లయ్య, పరికి గట్టమ్మ, ఓదెల కుమారస్వామి కుటుంబాలను వారు పరామర్శించారు.

**రాజాలు విగ్రహాన్ని ఆవిష్కరించిన చల్లా**

గత సంవత్సరం మృతిచెందిన గొల్లపల్లి వాస్తవ్యులు ఎల్లబోయిన రాజాలు ప్రథమ వర్ధంతి సందర్భంగా వారి కుటుంబసభ్యులు ఏర్పాటు చేసిన ఆయన విగ్రహాన్ని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డితో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాజాలు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమలో మాజీ ఎమ్మెల్యే వెంట పరామర్శించిన వారిలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు ఉన్నారు.



## వందేమాతర గీతాన్ని ఆలపించి జాతీయ భావాన్ని చాటి చెప్పారు

జయభేరి, దేవరకొండ :

దేవరకొండ మునగాల కొండలరావు ప్రభుత్వ డిగ్రీ కళాశాల అటానమస్ దేవరకొండలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు వందేమాతరం గీతం 150 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా కళాశాలలో రోజూ మాదిరిగానే విద్యార్థులు అధ్యాపకులు అధ్యాపకేతరులు వందేమాతర గీతాన్ని ప్రత్యేకంగా ఆలపించి జాతీయ భావాన్ని చాటి చెప్పారు.

## నియామక పత్రం అందజేత



జయభేరి, దేవరకొండ :

దేవరకొండ పట్టణంలో స్థానిక ఐ.బీ.లో ఆర్టిఐ సమాచార హక్కు ప్రచార్ సమితి నూతన కమిటీ సమావేశంలో నల్గొండ జిల్లా అధ్యక్షుడిగా నారమోని హరీష్ యాదవ్ నియమితులు అయ్యారు సమాచార హక్కు ప్రచార్ సమితి రాష్ట్ర అధ్యక్షులు కాట్రావత్ రాజు నాయక్ చేతుల మీదుగా నియామక పత్రం అందుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో నల్గొండ జిల్లా కార్యదర్శి ఏనుగుల వెంకటేశ్వర్లు, పీఏ పల్లి మండల అధ్యక్షుడు కస్నా నాయక్, దేవరకొండ నియోజకవర్గం అధ్యక్షులు రమేష్‌నాయక్,నల్గొండ జిల్లా కార్యదర్శి రమేష్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## సామూహిక వందేమాతరం గీతాలాపన



జయభేరి, చందంపేట :

చందంపేట వందేమాతర గీతానికి 150 సంవత్సరాలు నిండిన సందర్భముగా ప్రభుత్వ ఆదేశానుసారము జడ్పి హెచ్ఎస్ చందంపేట పాఠశాలలో సామూహికంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి వందేమాతర గీతాన్ని ఆలపించడం జరిగింది. ఈ సందర్భంగా ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు ఎం చంద్రశేఖర్ మాట్లాడుతూ వందేమాతర గీతము నవంబర్ 7 1875 సంవత్సరములో బంకించంద్ర చటర్జీ రచించిన ఆనందమట్ నావల్ నుండి ఈ యొక్క గేయాన్ని తీసుకోవడం జరిగిందని, ఈ గేయంలో మన దేశ ఔన్నత్యాన్ని సంస్కృతిని పొగడడం జరిగిందని ఈ యొక్క వందేమాతర గీతము స్వాతంత్ర ఉద్యమానికి ఊపిరి పోసిందని స్వాతంత్రం సిద్ధించడానికి కారణమైందని కొనియాడారు. ఈ కార్యక్రమములో గోవిందు కొండయ్య జోసెఫ్ చౌదరి రామచంద్రు ఎల్ మధు సంధ్యారాణి మొదలగు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## వందేమాతరం 150 వ వార్షికోత్సవ ఉత్సవాలు

- ఆదివాసి వీరుడు బిర్సాముండా జన్మదినోత్సవం




జయభేరి, దేవరకొండ :

దేవరకొండ తెలంగాణ రాష్ట్ర గిరిజన మహిళా డిగ్రీ కళాశాల దేవరకొండ వందేమాతరం 150 వార్షికోత్సవం, ఆదివాసి వీరుడు బిర్సాముండా జన్మ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినిలు అధ్యాపకులు పాల్గొన్నారు సమూహ గానం వందేమాతరం నిర్వహించి, వందేమాతరం రచయిత బంకించంద్ర చటో పాధ్యాయ సేవలను స్మరించు కోవటం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థినిలు దేశభక్తి గీతాలు ఆలపించారు. తర్వాత బిర్సా ముండా జీవితం స్వాతంత్ర సమరంలో ఆయన పోరాటం గురించి ప్రిన్సిపల్ డాక్టర్ ఎం హరిప్రియ విద్యార్థినులకు వివరణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ యూనిట్ 1 ప్రోగ్రామ్ ఆఫీసర్ మీనేశ్వరి ఎన్ఎస్ఎస్ యూనిట్ 2 ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ ఏ శ్యామల ఎన్ఎస్ఎస్ విద్యార్థినిలు, కళాశాల విద్యార్థినులు, ఫిసికల్ డైరెక్టర్ మహేశ్వరి,అధ్యాపకులు వైస్ ప్రిన్సిపల్ ఎన్. శ్వేత తదితరులు పాల్గొన్నారు.

## ఆటోలోనే రోమాన్స్

జయభేరి, హైదరాబాద్, నవంబర్ 7:

హైదరాబాద్ పాతబస్తీలో ఓ ఆటో డ్రైవర్ రోడ్డుపైనే హద్దులు దాటాడు. ఆటోలో యువతితో రొమాన్స్ చేస్తూ కనిపించాడు. ఇక అందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. వివరాల్లోకి వెళ్తే.. నల్గొండ క్రాస్ రోడ్స్ నుంచి కోఠి రూట్‌లో ప్రజల ముందే బరితెగించాడు. ఓ యువతితో రొమాన్స్ చేస్తూ ఆటో నడిపాడు. రోడ్డుపైనే ఆటోడ్రైవర్ చేసిన ఈ నిర్వాకానికి వాహనదారులు షాక్ అయ్యారు. ఆ వీడియో ఇంటర్నెట్‌లో తెగ చక్కర్లు కొట్టడంతో పోలీసుల వరకు మ్యాటర్ వెళ్ళింది. ఆటో నెంబర్ ఆధారంగా డ్రైవర్‌పై చాదర్ ఘాట్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పోలీసులు ఇలాంటి వారికి సరైన గుణపాఠం నేర్పాలని స్థానికులు అంటున్నారు.

# సాంకేతికతను అలవర్చుకుంటే ఉత్పత్తి సామర్థ్యం పెరుగుతుంది

- ఆధునాతన సాంకేతిక పరిజ్ఞానం శిక్షణా తరగతులు ముగింపులో డైరెక్టర్ డి. సుబ్రహ్మణ్యం
- శిక్షణ పూర్తి చేసుకున్న వారికి త్వరలో సర్టిఫికెట్లతో విద్యుత్ సారెలు పంపిణీ

**జయభేరి, పరవాడ :**




కులవృత్తి ఆధారంగా జీవనం సాగించే గ్రామీణ కార్మికుల ఆర్థిక స్థితిని బలోపేతం చేయడానికి 3, 4 బ్యాచ్ ల ఆధునాతన సాంకేతిక పరిజ్ఞానం శిక్షణా తరగతులు శుక్రవారం ముగిశాయి. గత నెల 29 నుంచి 10 రోజుల పాటు ఖాదీ అండ్ విలేజ్ ఇండస్ట్రీస్ కమిషన్ ఆధ్వర్యంలో మట్టి పాత్రల తయారీదారులకు ఈ శిక్షణ అందించినట్లు అసిస్టెంట్ డైరెక్టర్ డి. సుబ్రహ్మణ్యం తెలిపారు. శుక్రవారం పరవాడ మండలం జాజులవానిపాలెం గ్రామంలో జరిగిన ముగింపు కార్యక్రమాల్లో ఆయన పాల్గొని మాట్లాడుతూ, గ్రామీణ సాంప్రదాయ వృత్తులు నిలబెట్టుకోవాలంటే ఆధునిక పరికరాలు, యంత్రాల వినియోగం తప్పనిసరిగా అవశ్యకమని అన్నారు.
పాత వృత్తి అద్భుతమైన కళ. కానీ కాలంతో పాటు పద్ధతులు మారాలి. ఆధునాతన సాంకేతికతను అలవర్చుకుంటే ఉత్పత్తి సామర్థ్యం పెరుగుతుంది. మార్కెట్‌లో పోటీ ఎదుర్కొనే స్థాయి వస్తుంది.
స్వావలంబన కూడా సాధ్యమవుతుంది అని ఆయన తెలిపారు. అనకాపల్లి జిల్లాలో బంక మట్టి పాత్రల తయారీదారుల కోసం 2025-26 ఆర్థిక సంవత్సరంలో 40 ఎలక్ట్రిక్ పోటరీ వీల్స్ మంజూరు చేయబడ్డాయని వెల్లడించారు. శిక్షణ పూర్తయిన లబ్ధిదారులకు త్వరలోనే సర్టిఫికెట్లు అందజేయడంతో పాటు విద్యుత్ సారెలు కూడా పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. స్వరాజ్ సంఘం అధ్యక్షుడు ఐ.వి. రమణ వేములపూడి మాట్లాడుతూ, కె.వి.ఐ.సి చేపడుతున్న కార్యక్రమాలు గ్రామీణ కళాకారులకు ఉత్సాహం నింపుతున్నాయి. సంప్రదాయాన్ని నిలుపుకుంటూనే, ఆధునిక పరికరాలతో పనిలో నాణ్యత, మార్కెట్ విలువ పెంచుకోవాలి" అని సూచించారు. కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా కుమ్మర శాలివాహన సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి అనకాపల్లి రామస్వామి, కోశాధికారి మాకారపు సత్యనారాయణ, బర్నికాల గోవిందరావు, శిక్షణ టీచర్ ఎస్ అబ్బులు, గ్రామీణ కార్మికులు, సంఘ నాయకులు, మహిళా స్వయం సహాయక సమూహాల ప్రతినిధులు పాల్గొన్నారు.



## తక్షణమే కార్మికశాఖ విడిఎ పాయింట్స్ విడుదల చెయ్యాలి

- సిఐటియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గని శెట్టి డిమాండ్

**జయభేరి, పరవాడ:**

అక్టోబర్ నెల పూర్తయినా గాని నేటికీ వీడీఏ పాయింట్స్ గెజిట్ కార్మికశాఖ విడుదల చేయకపోవడం కార్మికులకు నష్టదాయకమైన చర్య అని సిఐటియు రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గని శెట్టి సత్యనారాయణ విమర్శించారు శుక్రవారం పరవాడలో జరిగిన సమావేశంలో గనిశెట్టి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్రప్రభుత్వ విధానాలువలన నిత్యావసర వస్తువులు ధరలుతో పాటు, పెట్రోల్, డిజిల్, గ్యాస్ ధరలు పెరిగిన నేపథ్యంలో పెరుగుతున్న ధరలకు అనుగుణంగా విడిఎ పాయింట్స్ పెరగవలసి ఉన్నది. సంవత్సరానికి రెండు పర్యాయాలు ఏప్రిల్, అక్టోబర్ నెలల్లో వినమయ ధరల సూచిక ఆధారంగా వేరియబుల్ డియర్నెస్ అలవెన్స్ పాయింట్స్ ను విడుదల చేయవలసి ఉన్నప్పటికీ అక్టోబర్ నెల పూర్తయినా ప్రకటించకపోవడాన్ని గని శెట్టి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నేటికీ విడిఎ గెజిట్ నోటిఫికేషన్ ప్రకటించకపోవడం కార్మికులకు తీవ్రంగా ఆర్థికంగా నష్టపోతున్నారని, అది యాజమాన్యాలకు ప్రయోజనం చేకూర్చాడమేనని గనిశెట్టి అన్నారు. తక్షణమే కార్మికశాఖ విడిఎ పాయింట్స్ విడుదల చేయాలని గని శెట్టి డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిఐటియు నాయకులు టి మల్లేశ్వరరావు, కే కృష్ణ, లక్ష్మణరావు, రమేష్, నాగరాజు, రాము, ఈశ్వరరావు, దేవా కిషోర్ తదితరులు పాల్గొన్నారు

## ఎట్టికేలకు స్మశాన వాటిక అభివృద్ధి పనులు ప్రారంభం



**జయభేరి, పరవాడ:**

మండల కేంద్రం పరవాడ గ్రామంలో స్మశాన వాటిక అభివృద్ధి పనులు ఎన్టీపీసీ సీస్సార్ నిధులు పన్నెండు లక్షలతో చేపట్టిన అభివృద్ధి పనులను శుక్రవారం ఎన్టీపీసీ అధికారులు, గ్రామ పెద్దలు చేతులు మీదగా మొదలు పెట్టారు. ఈ అభివృద్ధి పనులు గురించి గ్రామంలో నాయుకులు కొన్ని ఏళ్లుగా ఇదిగో అదిగో అంటూ డప్పేసుకొని తిరుగుతుండడంతో దీనిపై గ్రామంలో ప్రజలు నుంచి విమర్శలు వస్తుండడంతో ఎన్టీపీసీ సిఎస్ఆర్ నిధులలో వచ్చిన గ్రాంట్తో ఎట్టికేలకు ఈ పనులకు కొబ్బరికాయ కొట్టి శ్రీకారం చుట్టారు. ఈ నిధులుతో కాంపౌండ్ వాల్, ఆధునిక టైల్స్, చనిపోయిన వారి బంధువులు వేచి ఉండేందుకు వెయిటింగ్ హాల్ నిర్మాణం జరుగుతుందనీ అధికారులు తెలియజేసారు. ఇప్పిటికయ్యిన ఎన్టీపీసీ నిధులుతో స్మశాన వాటికను అభివృద్ధి చేస్తుడడంతో అక్కడ ఇబ్బందులు తొలగడానికి మార్గం సులువైయిందని గ్రామ ప్రజలు హార్షం వ్యక్తం చేశారు ఈ యొక్క కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎస్ ఏ నాయుడు, తెలుగుదేశం, జనసేన పార్టీ నాయకులు పైల రామచంద్రరావు, రెడ్డి శ్రీనివాసరావు, వార్డు మెంబర్లు పోతల అప్పలనాయుడు, గండి ఈశ్వరరావు, సచివాలయం సిబ్బంది, ఎన్టీపీసీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వందేమాతర గేయ సామూహిక అలాపన



**జయభేరి, పరవాడ:**

భారత ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుమేరకు జాతీయ గేయం వందేమాతరం బంకిం చంద్ర చటోపాధ్యాయచే 1875 న రచింపబడి 150 వ జయంతి జరుపుకుంటున్న సందర్భంగా స్వాతంత్ర సంగ్రామంలో స్వరాజ్యకాంక్ష రగిలించి తెల్ల వాడి గుండెల్లో ఫిరంగులు వందేమాతర నినాదాన్ని స్ఫూరణకు తెచ్చుకుంటూ, వందేమాతర జాతీయ గేయాన్ని పూర్తి నిడివితో పాటను అన్ని చరణాలతో వాడచీపురుపల్లి ఎలిమెంటరీ స్కూల్ నందు విద్యార్థులు అలాపించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా భారతీయ జనతా పార్టీ అనకాపల్లి జిల్లా బీజేవైఎం జిల్లా కార్యదర్శి మోస రామకృష్ణ, బిజెపి నాయకులు కొండలరావు, స్కూల్ టీచర్స్, బీజేపీ నాయకులు, విద్యార్థి, విద్యార్థులు పాల్గొన్నారు

## క్విజ్ పోటీలలో ప్రతిభ కనబర్చిన ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థి




**జయభేరి, పరవాడ:**

రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా నవంబర్ 26న అమరావతిలో నిర్వహించనున్న మాక్ అసెంబ్లీకి పరవాడ జూనియర్ కళాశాల విద్యార్థి హరిత పాడి ఎంపిక అయినందుకు ప్రిన్సిపాల్ మరియు అనకాపల్లి డి ఐ ఈ ఓ అయినా మద్దిలి వినోద్ బాబు అభినందించారు. అనకాపల్లిలో గురువారం నిర్వహించిన వక్తృత్వ వ్యాసరచన క్విజ్ పోటీలలో ప్రథమ స్థానం పొందడం వలన తమ విద్యార్థికి రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న మాక్ అసెంబ్లీకి వెళ్లే అవకాశం దక్కిందని అని అన్నారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యాపకులు గణేష్‌లక్ష్మీ, ఉషాకుమారి, రమణ, లక్ష్మీకాంతం, పద్మ, దివ్య, శేఖర్ బాబు విద్యార్థిని అభినందించారు.

## రోడ్డు ప్రమాదాల పైన ప్రత్యేక దృష్టి సారించి నివారణ చర్యలు తీసుకోవాలి

- కొండమల్లేపల్లి పోలీస్ స్టేషన్ ఆకస్మిత తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్
- గ్రామ పోలీసు అధికారులు ప్రజలకు మెరుగైన సేవలు అందించే విధంగా పని చేయాలి
- శాంతి భద్రతల పరిరక్షణకు అధికారులు, సిబ్బంది ఎల్లప్పుడూ ప్రజలు అందుబాటులో ఉంటూ పని చేయాలి

**జయభేరి, కొండమల్లేపల్లి :**



దేవరకొండ సబ్ డివిజన్ పరిధిలో కొండమల్లేపల్లి పోలీస్ స్టేషన్ ఆకస్మిత తనిఖీ చేసి పోలీస్ స్టేషన్ లో సిబ్బంది పని తీరు, పోలీసు స్టేషన్ పరిధిలోని పరిసరాలు, స్థితిగతులు గురించి యస్.ఐ ను అడిగి తెలుసుకుని రిసెప్షన్ మేనేజ్మెంట్, ఉమెన్ హెల్ప్ డెస్క్, స్టేషన్ రైటర్, లాక్ అప్, యస్.హెచ్.ఓ రూమ్ తదితర ప్రదేశాలు, సిబ్బందికి కేటాయించిన కిట్లను పరిశీలించడం జరిగింది. స్టేషన్ పరిధిలో నమోదు అవుతున్న, నమోదైన కేసుల వివరాలు, స్టేషన్ రికార్డ్ లు తనిఖీ చేసి కేసుల దర్యాప్తు విషయంలో అధికారులు అలసత్వం వహించవద్దని దర్యాప్తులో ఉన్న కేసులను సమగ్ర విచారణ చేపట్టి చట్ట ప్రకారం శిక్ష పడే విధంగా కృషి చేయాలని అన్నారు. గ్రామ పోలీసు అధికారులు ప్రతీ రోజు గ్రామానికి సందర్శించి ప్రజలతో మమేకం అవుతూ నేర నియంత్రణకు కృషి చేయాలని అన్నారు. ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా బాధితుల పట్ల తక్షణమే స్పందించాలని, ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో వుంటూ ప్రజల సమస్యలను తీర్చాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు నేర నియంత్రణకు కృషి చేయాలని, బ్లూ కోల్ట్, పెట్రో కార్ డ్యూటీ లో ఉన్నప్పుడు 100 డయల్ కాల్స్ కి తక్షణమే స్పందిస్తూ వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. పెట్రోలింగ్ సమయంలో పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీ షీటర్లను ప్రతి రోజు తనిఖీ చేయాలని, స్టేషన్ పరిధిలో సీసీటీవీల ఏర్పాటు పై దృష్టి సారించి సీసీ కెమెరాల ఏర్పాటుకు కృషి చేయాలని అన్నారు. సైబర్ క్రైమ్, డయల్ 100 వాటి వినియోగంపై విద్యార్థులు, ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిబ్బంది పని చేయాలని అన్నారు. అసాంఘిక కార్యకలాపాలు అయిన గంజాయి, అక్రమ ఇసుక రవాణా, పిడియస్ రైస్ అక్రమ రవాణా, జూదం లాంటి వాటిపై ఉక్కుపాదం మోపాలని అన్నారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రత్యేక నిఘా ఉంచాలని ప్రతీ రోజు డ్రంక్ అండ్ డ్రైవ్ లు, ఓవర్ స్పీడ్, ట్రిపుల్ డ్రైవింగ్, మైనర్లు వాహనాలు నడుపుట లాంటి వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టి స్పెషల్ డ్రైవ్ లు నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ మౌనిక ఐపీఎస్, సీఐ నవీన్ కుమార్ ఎస్.ఐ రమేష్, స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## జడ్పీ గర్ల్స్ స్కూల్ లో కలెక్టర్ తనిఖీలు

హెచ్ఎం ని సస్పెండ్ చేయాలని ఆదేశాలు

**జయభేరి, సంగారెడ్డి:**

సంగారెడ్డి లోని జడ్పీ గర్ల్స్ సెకండరీ స్కూల్ లో సమస్యలపై జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మండిపడ్డారు. స్కూల్లో శానిటైజేషన్ లేకపోవడంతో హెచ్ఎంపై ఆగ్రహం వ్యక్తం చేసారు. టాయిలెట్స్ శుభ్రంగా లేకుంటే విద్యార్థినులు ఎక్కడికి వెళ్లాలని ప్రశ్నించారు. హెచ్ఎం ని సస్పెండ్ చేయాలని డీఈవోకి ఆదేశాలు ఇచ్చారు. శానిటైజేషన్ సిబ్బందిని తొలగించి కొత్తవారిని తీసుకోవాలని సూచించారు.

## సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి



**జయభేరి, పరకాల, నవంబర్ 07:**

పరకాల నియోజకవర్గలోని గీసుగోండ మండలంలో శుక్రవారం బొడ్డు చింతలపల్లి, చంద్రయ్య పల్లి, అనంతరం, కొమ్మల, విశ్వనాధపురం గ్రామాలలో సి ఆర్ ఆర్, ఎస్సీ సబ్ ప్లాన్ నిధులతో ఎస్సీ కాలనీలలో చేపట్టనున్న 33 లక్షల 59వేల రూపాయలతో సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులకు పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలోనే గ్రామాల నిజమైన అభివృద్ధి మహర్దశను చేరుకుంటుందని అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అన్ని వర్గాల అభివృద్ధికి కట్టుబడి ఉందని, ముఖ్యంగా ఎస్సీ కాలనీలలో మౌలిక సదుపాయాల మెరుగుదల కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా నిధులు కేటాయించినట్లు తెలిపారు.
పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అందిస్తున్నామని, ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదిగడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాలకులు అభివృద్ధి పేరుతో దోచుకున్నారని, ధనిక రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని అన్నారు. మహిళల ఆర్థిక అభివృద్ధి లక్ష్యంగా పరకాల డైరీ ని ఏర్పాటు చేయబోతున్నామన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో నూతన రేషన్ కార్డులు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు బీమా, సన్న వడ్లకు రూ 500 బోనస్, మహాలక్ష్మి గ్యాస్ సబ్సిడీ, వడ్డీ లేని రుణాలు, శ్రీనిధి రుణాలు, ఇందిరమ్మ ఇల్లు, సీఎంఆర్ఎఫ్, కళ్యాణ లక్ష్మి, తదితర సంక్షేమ పథకాలను పార్టీలకు అతీతంగా అందజేస్తున్నామని తెలిపారు. అభివృద్ధి పనులు నాణ్యతతో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

## చిత్స్వరూప!

తే.గీ. విశ్వనాథాయ!మాయొక్క విభుడవీవె
విశ్వమును రక్షణము జేయు విభుడవీవె
విశ్వ శాంతిని స్థాపించ వేడుకొందు
చేరి కొలుతును నిన్ను నే చిత్స్వరూప!

తే.గీ. త్రిగుణ రహితాయ!మముగాంచు
దేవదేవ!
త్రివిధ తాప నివారకా!దేవదేవ!
బాంధవాయ!నిన్నెప్పుడు ప్రస్తుతింతు!
చేరి కొలుతును నిన్ను నే చిత్స్వరూప!

ఆ.వె. సృష్టి కారకాయ!స్రష్టవు నీవేను
దీన జనుల గాచు దేవుడీవె;
లోక రక్షకుండ!శోక మెందుకు మాకు?
చేరి కొలుతు నిన్ను చిత్స్వరూప!

ఆ.వె. నిరుపమాన!నేను నీదు భక్తుండను
నిర్గుణాయ!నాదు నేత్రములకు
ఎట్లు దర్శనమ్ము నిచ్చెదు వాడవో?
చేరి కొలుతు నిన్ను చిత్స్వరూప!

తే.గీ. సత్స్వరూపాయ!నిన్ను నే సన్నుతింతు
శుద్ధరూపాయ!నిన్ను నే స్తుతి యొనర్తు
భావనాతీత రూపాయ!భక్తి గొలుతు
చేరి కొలుతును నిన్ను నే చిత్స్వరూప!



జక్కని వేంకటరాజం
సిరిసిల్ల. 94400 21734

# జూబ్లీ ఓటర్లు ఎటూ..




✍ జయభేరి, హైదరాబాద్, నవంబర్ 7:

తెలంగాణలో జూబ్లీహిల్ ఉప ఎన్నికలకు సమయం దగ్గర పడుతోంది. దీంతో అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్, బీజేపీ ప్రచార జోరు పెంచాయి. నవంబర్ 11న ఎన్నికలు జరుగనున్నాయి. ఈ నేపథ్యంలో సిట్టింగ్ స్థానం నిలబెట్టుకోవాలని బీఆర్ఎస్ ప్రచారంలో వినూత్న పద్ధతులు అవలంబిస్తోంది. పవర్‌పాయింట్ ప్రజంటేషన్ల ద్వారా కేటీఆర్ గత ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలను ప్రజల మధ్య ఎండగడుతున్నారు. ఇక అధికార కాంగ్రెస్ ఇక్కడ గెలిచి హైదరాబాద్‌పై పట్టు సాధించాలని భావిస్తోంది. ఇక బీజేపీ కూడా తర్వాత అధికారం తమదే అని నిరూపిచాలంటే.. జూబ్లీహిల్స్ గెలవాలని భావిస్తోంది. ఈ క్రమంలో ఈ ఎన్నికలు ఇక్కడి ఓటర్లకు కూడా ఓపరీక్షగా మారాయి. జూబ్లీహిల్స్ రెండు సార్లు విజయాన్ని అందుకున్న బీఆర్ఎస్ ఈసారి ప్రజలకు చేసిన అభివృద్ధి పనుల జాబితాను చూపిస్తూ తమ ఆధిపత్యాన్ని నిలబెట్టుకునే ప్రయత్నంలో ఉంది. రహదారులు, మౌలిక సదుపాయాలు, పారిశుద్ధ్యం, ప్రజా సేవల విస్తరణ అనే అంశాలను ప్రధానంగా ప్రచారంలో వినిపిస్తోంది. పేదలకు అండగా, ధనికులకు సౌకర్యాలుగా రెండు వర్గాలకు సమాన ప్రాధాన్యం ఇచ్చినట్లు చెప్పుకుంటోంది.

ప్రస్తుతం రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ, జూబ్లీహిల్‌స్‌లో మాత్రం ప్రత్యక్ష పనుల కంటే విమర్శలపై దృష్టి పెట్టింది. బీఆర్ఎస్ పాలనలో అభివృద్ధి లేకుండా పోయిందని చెబుతూ ప్రజాభిప్రాయాన్ని ప్రభావితం చేయాలని చూస్తోంది. గెలిస్తే పనులు చేస్తామని నమ్మకం కల్పించే ప్రయత్నంలో ఉంది. కానీ ఇప్పటిదాకా చేసిన పనుల జాబితా లేకపోవడం ఓటర్లలో చర్చనీయాంశమవుతోంది.

బీజేపీ జూబ్లీహిల్‌స్‌ను తెలంగాణలో ఎదుగుదలకు ప్రారంభ వేదికగా చూస్తోంది. ''దేశవ్యాప్తంగా మేము పాలిస్తున్నాం, తెలంగాణలో కూడా ఎదగాలంటే ఈ సీటు అవసరం'' అనే నినాదంతో ప్రచారం చేస్తోంది. స్థానిక అభ్యర్థి కన్నా పార్టీ బ్రాండ్ ప్రభావంపై ఆధారపడుతున్న వ్యూహం స్పష్టంగా కనిపిస్తుంది.ఓటర్ల ముందున్న ప్రధాన ప్రశ్న – బీఆర్ఎస్ గతంలో చెప్పిన అభివృద్ధి నిజమా, కాదా? కాంగ్రెస్ అధికార పార్టీగా ఉన్నందున నిధుల ప్రాధాన్యం దృష్టిలో ఉంచి ఓటు వేస్తారా? లేక జాతీయ స్థాయిలో ఉన్న బీజేపీకి స్థానికంగా అవకాశమివ్వాలా? అనే మూడు కోణాలు ఇప్పుడు జూబ్లీహిల్స్ ఎన్నికల గమ్యాన్ని నిర్ణయిస్తాయి. జూబ్లీహిల్స్ ఓటర్ ధోరణి నగరంలో రాబోయే ఎన్నికల దిశను సూచిస్తుంది. రాజకీయ పార్టీలు వాగ్దానాల సుదీర్ఘ జాబితా కంటే ప్రజలు చూసిన అభివద్ధినే తూకం వేస్తేనే ఈ పోరు ప్రజాస్వామ్య శక్తిని సార్థకం చేస్తుంది.

జనసేన, టీడీపీ ఎటూ తెలంగాణలో ఉప ఎన్నిక ప్రతిష్టాత్మకంగా మారింది. జూబ్లీహిల్స్ ఫలితాలు అన్ని పార్టీలకు ప్రతిష్టాత్మకమే. అక్కడ బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ మధ్య ప్రధానంగా పోటీ ఉంది. బిజెపి సైతం గట్టిగానే ప్రయత్నం చేస్తోంది. ట్రయాంగిల్ ఫైట్ లో నువ్వా నేనా అన్నట్టు పరిస్థితి ఉంది. ఇది గులాబీ పార్టీ సిట్టింగ్ స్థానం. దీంతో ఆ పార్టీ ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. అధికార కాంగ్రెస్ పార్టీ సైతం గట్టిగానే పోరాడుతోంది. ముస్లింలను తమ వైపు తిప్పుకునేందుకుగాను అజారుద్దీన్ కు ఏకంగా మంత్రి పదవి ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ. ఒకవైపు అధికారం, ఇంకోవైపు సామాజిక ఈక్వేషన్స్ నడుమ విజయం సాధిస్తాం అన్న ధీమాలో ఉంది కాంగ్రెస్ పార్టీ. కానీ సర్వేలు మాత్రం బిఆర్ఎస్ వైపు మొగ్గు చూపుతున్నాయి. ఇటువంటి తరుణంలో ఆ నియోజకవర్గంలో ఎంతో కొంత క్యాడర్ ఉన్న తెలుగుదేశం పార్టీ వైపు ప్రధాన పార్టీలు చూస్తున్నాయి.వాస్తవానికి భారతీయ జనతా పార్టీకి (టిడిపి తో పాటు జనసేన మద్దతు ప్రకటించాలి. కానీ బిజెపి అడిగిందో.. లేదో తెలియదు కానీ జనసేన పార్టీ తరపున బిజెపి మద్దతు ప్రకటన వచ్చింది. కానీ పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి రాలేదు.

తెలంగాణకు చెందిన జనసేన నేతలు బిజెపికి మద్దతు ప్రకటించారు. అయితే ఇప్పుడు తెలుగుదేశం పార్టీ మద్దతు ఎవరికీ అనే ప్రశ్న వినిపిస్తోంది. ఇప్పటివరకు టిడిపి నుంచి ఎటువంటి అధికారిక ప్రకటన రాలేదు. అయితే మెజారిటీ టిడిపి శ్రేణులు మాత్రం కాంగ్రెస్ పార్టీ వైపు మొగ్గు చూపుతున్నాయి. ఇప్పటికీ రేవంత్ రెడ్డి తమ వాడు అన్న అభిప్రాయం టిడిపి క్యాడర్లో ఉంది. అందుకే అన్నదికారికంగా టిడిపి శ్రేణులు కాంగ్రెస్కు జై కొడుతున్నాయి. మరోవైపు బీఆర్ఎస్ అభ్యర్థి కుటుంబ నేపథ్యం అంతా తెలుగుదేశం పార్టీకి అనుబంధంగా ఉంటుంది. ఆపై చంద్రబాబు కుటుంబంతో చనిపోయిన ఎమ్మెల్యే సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. 2014లో జూబ్లీహిల్స్ ఎమ్మెల్యేగా టిడిపి నుంచి గాంధీ గెలిచారు. తరువాత గులాబీ పార్టీలో చేరిపోయారు. అయితే ప్రత్యేక పరిస్థితుల్లోనే ఆయన ఆ పార్టీలో చేరాల్సి వచ్చింది. కానీ చంద్రబాబు కుటుంబంతో సన్నిహిత సంబంధాలు కొనసాగిస్తూ వచ్చారు. దీంతో తెలుగుదేశం పార్టీకి చెందిన కమ్మ సామాజిక వర్గం కొంత వరకు గాంధీకి మద్దతు తెలుపుతోంది. అయితే బిజెపి కేంద్రమంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ మాత్రం తమకు టిడిపితో పాటు జనసేన మద్దతు ఉందని చెబుతున్నారు. అయితే టిడిపి అధికారిక ప్రకటన చేస్తుందా? లేకుంటే పార్టీ శ్రేణుల ఇష్టానికి వదిలేస్తుందా? అన్నది చూడాలి.



## రెట్టింపైన కొండగట్టు సేవల ఖర్చు

✍ జయభేరి, కరీంనగర్, నవంబర్ 7:

తెలంగాణలోని ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు అంజన్న భక్తులకు ఆలయ అధికారులు షాకింగ్ వార్త చెప్పారు. పలు రకాల ఆర్జిత సేవల టికెట్ ధరలను భారీగా పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. ప్రస్తుతం ఉన్న ధరలను ఒకేసారి డబుల్ చేశారు. పెరిగిన ధరలు ఈ నెల అనగా నవంబర్ 15 నుంచి అమల్లోకి వస్తాయని ఈవో తెలిపారు. భక్తులు దీన్ని గమనించాలని కోరారు. జగిత్యాల జిల్లాలోని కొండగట్టు అంజన్న భక్తులకు అలర్ట్.. ఆర్జిత సేవల టికెట్ ధరలను పెంచినట్లు ఆలయ ఈవో శ్రీకాంత్ బుధవారం నాడు వెల్లడించారు. ఏ టికెట్ ధర ఎంత పెరిగింది అంటే.. చందన పూజ టికెట్ ధర గతంలో రూ.800 ఉండగా.. ఇప్పుడు దాన్ని ఏకంగా 1500 రూపాయలకు పెంచారు. అలానే రూ.400 ఉన్న అంతరాలయ దర్శనం టికెట్ ధరను రెట్టింపు చేశారు. అంటే 400 నుంచి రూ.800లకు పెంచారు.అలానే ప్రస్తుతం శాశ్వత అభిషేకం టికెట్ ధర రూ. 1,116 ఉండగా.. దాన్ని ఏకంగా ఒకేసారి రూ. 10 వేలకు పెంచారు.ఇదేకాక ఆలయంలో కొత్తగా అనేక రకాల ఆర్జిత సేవలు ప్రవేశపెట్టినట్లు ఆలయ ఈవో తెలిపారు. ఇందులో భాగంగా ప్రతిరోజు ఉదయం సుప్రభాత సేవ సమయంలో.. స్వామి వారిని దర్శనం చేసుకునేందుకు ప్రత్యేక దర్శన టికెట్ రూ.1000 తీసుకొచ్చారు. అలానే శని గ్రహ పీడ నివారణ పూజ టికెట్ ధరను రూ.1000గా నిర్ణయించారు. మన్యసూక్త హోమం కోసం రూ. 2000, వడమాల టికెట్‌ను రూ.1,116గా నిర్ణయించారు. పెరిగిన వివధ దర్శన, పూజా టికెట్ ధరలు నవంబర్ 15 నుంచి అమల్లోకి వస్తాయి అని ఆలయన ఈవో తెలిపారు. భక్తులు దీన్ని గమనించవల్సిందిగా కోరారు.అలాగే ఆలయానికి కొత్తగా పీఆర్వో కార్యాలయాన్ని ఏర్పాటు చేయబోతున్నట్లు ఆలయ ఈవో తెలిపారు. గుడిచి చెందిన 11 ఎకరాల భూమిని చదును చేసి లీజుకు ఇస్తామన్నారు. మూలవిరాట్టుకు 60 సంవత్సరాల నుంచి చందనం తొలగించలేదన్నారు. కమిషనర్ నుంచి ఆదేశాలు రాగానే చందనం తొలగింపు కార్యక్రమం ప్రారంభిస్తామని తెలిపారు. ఆ తర్వాత బేతాళునికి చందనోత్సవం నిర్వహిస్తామన్నారు.ఇదిలా ఉంటే కార్తీక పౌర్ణమి సందర్భంగా బుధవారం నాడు కొండగట్టులో గిరి ప్రదక్షిణ అంగరంగా వైభవంగా జరిగింది. ఎన్నడూ లేని విధంగా సుమారు 7 వేల మంది భక్తులు పాల్గొన్నారు. కార్తీక పూర్ణమి, గురునానక్ జయంతి సందర్భంగా హాలీడే కావడంతో భక్తులు భారీగా తరలివచ్చినట్లు నిర్వాహకులు తెలిపారు.

## అమరవీరుల ఆశయాలను సాధిస్తాం

- సాదినేని వెంకటేశ్వరరావు, బండారి ఐలయ్య, సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు

✍ జయభేరి, గార్ల, నవంబర్ 7:



భూమి,భుక్తి,ఈ దేశ విముక్తి కోసం ముందుకు నడిచి ఎర్రజెండాను తమ నెత్తుటి మరకలతో తడిపి, రేపటి ఉషోదయం కోసం,దోపిడి వ్యవస్థకు వ్యతిరేకంగా గొంతెత్తి గర్జించిన కమ్యూనిస్టు నాయకులు మార్క్సిజం,లేని నిజం,మావో ఆలోచన విధానాలకు అనుగుణంగా కమ్యూనిస్టు పోరాట వీరుల ఆశయ సాధనకై నేటి తరం ఉద్యమించాలని సిపిఐ (ఎం ఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సాదినేని వెంకటేశ్వరరావు, బండారి ఐలయ్యలు పిలుపునిచ్చారు.న్యూ డెమోక్రసీ పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా అమరవీరుల వారోత్సవాల సందర్భంగా శుక్రవారం గోపాలపురం గ్రామంలో మట్టపల్లి వీరభద్రం అధ్యక్షతన అమరవీరుల సంస్మరణ బహిరంగ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, దోపిడి కోటలను కూల్చే ప్రజా యుద్ధ పందా ప్రజారాజ్య నిర్మాణానికి సమ సమాజ స్థాపనకు పోరాడిన అమరుల వారసత్వాన్ని పునికి పుచ్చుకొని ప్రజా ఉద్యమాలను ముందుకు నడపాలని కోరారు.దేశంలో, రాష్ట్రంలో పాలక ప్రభుత్వాలు ప్రజా సమస్యలను గాలికొదిలేసి తమ స్వార్థపర రాజకీయ అవసరాల కోసం పనిచేస్తున్నారని అన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ పేదల పొట్ట కొట్టి పెద్దలకు పంచి పెడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. దోపిడి వ్యవస్థకు వ్యతిరేకంగా రైతులు పండించే పంటలకు గిట్టుబాటు ధరకై కార్మికుల హక్కుల సాధన కోసం న్యూ డెమోక్రసీ పార్టీ నిరంతరం ప్రజల పక్షాన పోరాడుతుందని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలుపరచకుండా మాటల గారడితోనే మోసపూరిత వాగ్దానాలతో ముందుకు వెళ్లడం సిగ్గుచేటు అని వారన్నారు.ప్రజా ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను తక్షణమే అమలు పరచాలని,అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు,పెన్షన్ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు జడ సీతారామయ్య, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ మహబూబాబాద్ డివిజన్ కార్యదర్శి నందగిరి వెంకటేశ్వర్లు,జడ సత్యనారాయణ,మండల కార్యదర్శి జి.సక్రు, నాయకులు గణేష్,ఇర్రి రవి,జడ ఐలమ్మ, గోళ్ళ మాధవరావు,పాక వీరన్న, జంగాల పెంటయ్య, గోళ్ళ సుజాత తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగులు 2025-2026 సం. లైఫ్ సర్టిఫికెట్స్ ఆన్ లైన్లో పంపించాలి

✍ జయభేరి, దేవరకొండ :

దేవరకొండ ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల కార్యవర్గ సమావేశంలో అధ్యక్ష, కార్యదర్శి తాడిశెట్టి నరసింహ, అంకం చంద్రమౌళి మాట్లాడుతూ 20252026 సంవత్సరంనకు అందరు పెన్షనర్స్ తమ, తమ లైఫ్ సర్టిఫికెట్స్ ఆన్ లైన్లో డిసెంబర్ 2025 లోపు సమర్పించవలయును. లేకున్నా జనవరి మాసం పెన్షన్ నిలుపుదల చేయబడును అని తెలియజేసినారు. ఇందుకొరకు అందరు పెన్షనర్స్ ఐడెంటిటీ కార్డు, ఆధార్ కార్డు, ఆధారుకు లింక్ చేయబడిన ఫోన్ నెంబర్ కల్గిన ఫోన్, బ్యాంకు పాస్ బుక్, పోస్ పోర్ట్ సైజ్ ఫోటో వెంటతీసుకొని రాగలరు. అందరు ప్రత్యక్షముగా హాజరు కావలయును అని కోశాధికారి లింగయ్య తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో సహా అధ్యక్షులు గంగిడి దామోదర్ రెడ్డి, ఉపాధ్యక్షులు, ఆకులపల్లి ఇజక్, పడమటి శాంతకుమారి,సంయుక్త కార్యదర్శి వనం బుచ్చయ్య, కార్యనిర్వాహక కార్యదర్శి మహమ్మద్ యూసుఫ్ షరీఫ్, ప్రచార కార్యదర్శి పగిడిమర్రి సత్యమూర్తి,కంచర్ల నారాయణ రెడ్డి జిల్లా కార్యదర్శి,అలంపల్లి శ్రీనివాసులు,నాగమణి,శ్రీనివాసులు,లక్ష్మయ్య, ముడావత్ కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.







## శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో ప్రత్యేక భజనలు

✍ జయభేరి, దేవరకొండ :

దేవరకొండ శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో నిత్య భజనలు లో భాగంగా శుక్రవారం భజన కార్యక్రమం వైభవంగా నిర్వహించినారు. అల్పాహారం దాత సముద్రాల జగన్మోహన్ _ జయలక్ష్మి నిత్య భజనలు చేయడం వల్ల భక్తులలో భక్తి పెరుగుతుంది. చప్పట్లు కొట్టి భజన చేయడం వలన ఆరోగ్యం అభివృద్ధి చెందుతుంది అని ఆలయ కమిటీ వారు తెలియజేసినారు. ఈ భజన కార్యక్రమంలో ఆలయం అధ్యక్షులు చీదెళ్ల వెంకటేశ్వర్లు, కార్యదర్శి సముద్రాల ప్రభాకర్, కోశాధికారి కొత్త సుబ్బారావు, తేలుకుంట్ల రవి, గందె శ్రీనివాసులు (రైస్ మిల్), దామెర జగన్, గందె శ్రీనివాసులు, నేలంటి కిరణ్, దొడ్డి శ్రీనివాసులు, సముద్రాల చంద్రశేఖర్, ఊరుకొండ సంతోష్, వి శ్రీనివాసులు, గుద్దేటి సత్యం, ఇడుకుల్లా పుల్లయ్య, నీల అశోక్, అర్థం మల్లేష్, కల్వ తిరుపతయ్య, నీల సత్తెమ్మ, సముద్రాల పద్మ, తాడిశెట్టి గీత, సముద్రాల జయలక్ష్మి, తేలుకుంట్ల శైలజ, గూడెల్లి జ్యోతి, శైలజ, కల్వ మణెమ్మ తదితరులు పాల్గొన్నారు.

## వాసవి మహిళలు కొండమల్లేపల్లిలో 108 కళాశాల పూజలో కోలాటం



✍ జయభేరి, దేవరకొండ :

కొండమల్లేపల్లిలో అఖిల విశ్వ గాయత్రీ పరివార్ శాంతి కుంజు హరిద్వార్ గాయత్రి పరివార్ వారి ఆధ్వర్యంలో కలుశ శోభాయాత్ర గాయత్రి సహస్ర దీప యజ్ఞం 108 కుండముల జ్ఞాన గాయత్రీ మహా యజ్ఞంలో భాగంగా శోభయాత్రలో దేవరకొండ వాసవి మహిళలు చేసిన గోమాత కోలాటం అందరి భక్తులను ఆకర్షించింది. దేవరకొండ వాసవి మహిళా భక్తులు కోలాటం ఎంత చక్కగా చేసినారు అని ఆనందం వ్యక్తం చేసినారు. కొండమల్లేపల్లి అఖిల విశ్వ గాయత్రి పరివార్ బృందం దేవరకొండ వాసవి మహిళలను ప్రత్యేకంగా అభినందించినారు. వాసవి మహిళలు మాట్లాడుతూ.. మాకు ఏడుకొండలు మాస్టర్ మాకు చక్కగా నేర్పించినారు. దేవరకొండలో ఏడుకొండలు మాస్టర్ భక్తి పాటలకు చాలా చక్కగా కోలాటాలు నేర్పిస్తాడని తెలియజేసినారు.



## రెండు నూతన సబ్ రేషన్ షాపులను ప్రారంభించిన తహసిల్దార్



✍ జయభేరి, తుర్కపల్లి, నవంబర్ 07 :

జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం తుర్కపల్లి మండలంలో రెండు నూతన రేషన్ సబ్ సెంటర్ లను ప్రారంభించినట్లు తాసిల్దార్ దేశ్యా నాయక్ అన్నారు. శుక్రవారం తుర్కపల్లి మండలం ములకలపల్లి రేషన్ షాపు నుండి ప్రతి నెల రెండు కిలోమీటర్ల దూరం వెళ్లి రేషన్ బియ్యం తీసుకోవడం ఇబ్బందిగా గుర్తించి జేతురామ్ తండాకు, గొల్లగూడెం రేషన్ షాప్ నుండి రామోజీ నాయక్ తండా వాసుల నిమిత్తం వారి తండాలో రేషన్ నూతన సబ్ సెంటర్ ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా నూతన రేషన్ సబ్ సెంటర్లను ఏర్పాటు చేయడం చాలా సంతోషకరమని గ్రామస్తులు తండావాసులు జిల్లా కలెక్టర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రఘురామారావు, రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

## చర్లలో పోడు భూముల రగడ

✍ జయభేరి, భద్రాద్రి కొత్తగూడెం:

చర్ల మండలంలోని చినముసిలేరు పంచాయతీ పరిధిలోని తిమ్మిరి గూడెం, కలివేరు పంచాయతీ పరిధిలోని జంగాలపల్లి గ్రామాల వద్ద పోడు భూములపై మళ్లీ ఉద్రిక్తత చెలరేగింది.. తన చేల చుట్టూ అటవీ శాఖ అధికారులు జేసీబీలతో ట్రెంచ్ తవ్వకాలు ప్రారంభించడంతో ఆదివాసీలు ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ పూర్వీకుల కాలం నుంచి సాగుచేసుకుంటున్న భూములను వదిలే ఉద్దేశం లేదని గిరిజనులు స్పష్టం చేశారు.. గతంలో ఇప్పటికే 60 ఎకరాల భూములు అటవీ శాఖ స్వాధీనం చేసుకుందని వారు ఆరోపించారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో చర్ల పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని ఇరువురితో చర్చలు జరిపారు. అధికారులు వేరే చోట భూములు చూపిస్తామని చెబుతున్నా ఆదివాసీలు ఒప్పుకోవడం లేదు. స్థానికుల ఆవేదన మేరకు సమస్య పరిష్కారం కోసం రెవెన్యూ, అటవీ శాఖల సమన్వయంతో సమగ్ర నివేదిక సిద్ధం చేయాలంటూ పలు గిరిజన సంఘాలు డిమాండ్ చేశాయి.



# క్రూరత్వానికి చిరునామా కుంభ

మహేష్‌బాబురాజమౌళి కాంబినేషన్‌లో రూపొందుతున్న గ్లోబల్ యాక్షన్ అడ్వెంచర్ చిత్రానికి సంబంధించిన భారీ ఈవెంట్ ఈ నెల 15న హైదరాబాద్‌లో జరగబోతున్న విషయం తెలిసిందే. ఇదే వేదికపై దర్శకుడు రాజమౌళి సినిమా టైటిల్‌తో పాటు ఫస్ట్‌గ్లింప్స్‌ను విడుదల చేస్తారని ప్రచారం జరుగుతున్నది. ఈవెంట్‌కు ముందుగానే దర్శకధీరుడు ఈ సినిమాకు సంబంధించి సర్‌ప్రైజ్ అప్‌డేట్‌ను పంచుకున్నారు. ఇందులో మలయాళ అగ్ర నటుడు పృథ్వీరాజ్ సుకుమారన్ ప్రతినాయకుడి పాత్రను పోషిస్తున్న విషయం తెలిసిందే. శుక్రవారం కుంభ అనే పాత్రలో ఆయన ఫస్ట్‌లుక్‌ను విడుదల చేశారు. హైటెక్ వీల్‌చైర్‌లో కూర్చొని న్యూఏజ్ విలన్‌గా ఆయన లుక్ ఆకట్టుకుంటున్నది. 'క్రూరమైన, శక్తివంతమైన విలన్ కుంభను మీకు పరిచయం చేస్తున్నాం. ఈ లుక్ నాకు క్రియేటివ్‌గా ఎంతో సంతృప్తినిచ్చింది' అని రాజమౌళి సోషల్‌మీడియాలో పేర్కొన్నారు. 'ఎస్ఎస్ఎంబీ29' వర్కింగ్ టైటిల్‌తో రూపొందుతున్న ఈ చిత్రాన్ని 'గ్లోబల్ ట్రాటర్' (ప్రపంచ యాత్రికుడు) అనే హ్యాష్‌ట్యాగ్‌తో రాజమౌళి ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. భారతీయ పురాణాలతో ముడిపడిన ఈ కథలో హీరో మహేష్‌బాబు ప్రపంచాన్ని చుట్టి వచ్చే సాహసయాత్రికుడి పాత్రలో కనిపిస్తారని, అటవీ నేపథ్యంలో హైఇంటెన్సిటీ అడ్వెంచరస్ మూవీగా మెప్పిస్తుందని అంటున్నారు.

# వేటకు సిద్ధం



విఖ్యాత నటుడు కమల్‌హాసన్ మరో ఎక్సయిటింగ్ ప్రాజెక్ట్‌ని ప్రకటించారు. ప్రముఖ స్టంట్ కొరియోగ్రాఫర్లు అన్బు, మణి, అరివు మణి(అన్బరివ్)లను దర్శకులుగా పరిచయం చేస్తూ రాజ్‌కమల్ ఫిల్మ్స్ ఇంటర్నేషనల్ పతాకంపై కమల్‌హాసన్, మహేంద్రన్ కలిసి 'KHAA' పేరుతో ఓ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. 'హంట్ మోడ్ ఆన్' అనేది ఉపశీర్షిక. 'విక్రమ్' సినిమాలో అద్భుతమైన స్టంట్ కొరియోగ్రఫీతో ప్రేక్షకుల మదిలో అన్బరీవ్ చెరగని ముద్ర వేశారని, దర్శకులుగా వారి కొత్త ప్రయాణం మొదలవ్వబోతున్నదని, కమల్ హీరోగా తెరకెక్కనున్న ఈ సినిమా ఐకానిక్ స్థాయిలో భారీ యాక్షన్ అడ్వెంచర్‌గా రూపొందనున్నదని మేకర్స్ తెలిపారు. త్వరలో షూటింగ్ ప్రారంభం కానున్న ఈ సినిమాకు కెమెరా: సునీల్ కేఎస్, సంగీతం: జేక్స్ బిజోయ్.



# కళ్లలోనే ఏదో మాయ ఉంది మనసా..

తొలి చిత్రంలోనే గ్లామర్ షోతోపాటు అభినయంతో కట్టిపడేసింది ఈ వయ్యారి. కానీ ఫస్ట్ మూవీ డిజాస్టర్ కావడంతో ఆమెకు పెద్దగా హెల్ప్ కాలేదు. అయితే తెలుగులో నెమ్మదిగా ఆఫర్స్ మాత్రం అందుకుంది. ప్రస్తుతం చేతిలో నాలుగైదు సినిమాలతో బిజీగా ఉంది. మిస్టర్ బచ్చన్ తర్వాత ఈ అమ్మడు నటించిన కింగ్డమ్ సినిమా విడుదలైంది. జూలై 31న అడియన్స్ ముందుకు వచ్చిన ఈ సినిమాకు పాజిటివ్ రివ్యూస్ వస్తున్నాయి. అంతేకాదు.. ఈ మూవీ ప్రమోషన్లలో గ్లామర్ లుక్స్ లో కట్టిపడేసింది భాగ్యశ్రీ. దీంతో ఈ అమ్మడు ఫోటోస్ తెగ వైరలవుతున్నాయి. కొత్త నేషనల్ క్రష్ అదిరిపోయిందంటూ భాగ్యశ్రీ ఫోటోస్ షేర్ చేస్తున్నారు ఫ్యాన్స్. ప్రస్తుతం రామ్ పోతినేని సరసన నటిస్తుంది. అలాగే దుల్కర్ సల్మాన పక్కన కాంత అనే చిత్రంలో నటిస్తుంది. ఈ రెండు సినిమాలు త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానున్నాయి. ఇప్పటికే ఈ సినిమాల నుంచి విడుదలైన పోస్టర్స్, సాంగ్స్ ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ఇదిలా ఉంటే ప్రస్తుతం ఈ బ్యూటీ ఫోటోస్ నెట్టింట ట్రెండ్ అవుతున్నాయి. సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే ఈ అమ్మడు షేర్ చేసే ఫోటోలకు మంచి క్రేజ్ ఉంది.

# ఇప్పటి వరకు రాని కథ!



కన్నడ భామ రుక్మిణి వసంత్ వరుసగా భారీ చిత్రాలతో బిజీగా ఉంది. ఇటీవల విడుదలైన బ్లాక్‌బస్టర్ హిట్ 'కాంతార: చాప్టర్ 1'లో యువరాణి కనకావతి పాత్రలో ఆమె అభినయానికి మంచి ప్రశంసలు దక్కాయి. ప్రస్తుతం ఈ భామ కన్నడంలో యశ్‌తో కలిసి 'టాక్సిక్', తెలుగులో ఎన్టీఆర్ 'డ్రాగన్' చిత్రంలో కథానాయికగా నటిస్తున్నది. ఈ సందర్భంగా తాజా ఇన్‌స్టాగ్రామ్ చిట్‌చాట్‌లో అభిమానులతో ఈ సొగసరి 'టాక్సిక్' సినిమా విశేషాలను పంచుకుంది. ఇప్పటివరకు ఇండియన్ స్క్రీన్‌పై రానటువంటి వినూత్న కథాంశమిదని, రా అండ్ రస్టిక్‌గా ఉంటుందని చెప్పింది. 'ఈ కథ ఎన్నో లేయర్స్‌తో కూడుకొని అద్భుతంగా ఉంటుంది. దర్శకురాలు గీతూమోహన్‌దాస్ గొప్ప విజన్‌తో తెరకెక్కిస్తున్నారు. ఈ కథలో హృదయాన్ని కదిలించే ఎమోషన్స్ కూడా ఉంటాయి.' అని రుక్మిణి వసంత్ చెప్పింది. 'కేజీఎఫ్2' తర్వాత యశ్ నటిస్తున్న పాన్ ఇండియా చిత్రం 'టాక్సిక్'పై ఇప్పటికే అంచనాలేర్పడ్డాయి. వచ్చే ఏడాది మార్చి 16న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకురానుంది.

# నా ఒళ్లంతా ఆడిందే తైతక్కా..



అగ్రహీరో రామ్‌చరణ్ నటిస్తున్న మోస్ట్ అవైటెడ్ రస్టిక్ యాక్షన్ డ్రామా 'పెద్ది'. జాన్వీకపూర్ కథానాయిక. 'ఉప్పెన' ఫేం బుచ్చిబాబు సానా దర్శకుడు. సతీష్‌కిలారు నిర్మాత. వచ్చే ఏడాది మార్చి 27న సినిమా విడుదల కానున్నది. ప్రచారంలో భాగంగా శుక్రవారం ఈ సినిమాలోని 'చికిరి చికిరి' సాంగ్‌ని మేకర్స్ విడుదల చేశారు. బాలాజీ రాసిన ఈ పాటను ఏ.ఆర్. రెహమాన్ స్వరపరచగా, మోహిత్ చౌహాన్ ఆలపించారు. జానీ మాస్టర్ కొరియోగ్రఫీ అందించారు. ఇక ఈ పాట చిత్రీకరణ విషయానికొస్తే.. పర్వత ప్రాంతంలో నివసించే పెద్ది.. ఓ రోజు గ్రామంలో తన చికిరి (జాన్వీకపూర్)ని చూశాడు. ఆమె అందం, అమాయకత్వం అతడ్ని మంత్రముగ్ధుడిని చేశాయి. ఆమెను చూసిన తన్మయంలో పెద్ది ఈ పాట పాడతాడని మేకర్స్ తెలిపారు. 'ఆ చంద్రుడ్లో ముక్క.. జారిందే నీలెక్క. నా ఒళ్లంతా ఆడిందే తైతక్కా..' అంటూ సాగే ఈ పాటలో రామ్‌చరణ్ రాకింగ్ డాన్స్ మూమెంట్స్, ఆయన ఎక్స్‌ప్రెషన్స్, రిథమ్, హ్యాపీనెస్ హైలైట్‌గా నిలుస్తాయని, ఆయన హుక్ స్టెప్ ఇప్పటికే వైరల్‌గా మారిందని, సినిమాలో జాన్వీకపూర్ ఎంట్రీలో ఈ పాట వస్తుందని, ఆమె దీపాన్ని ఎత్తి తన లుక్‌ని రివీల్ చేసే సీన్ మ్యాజిక్‌లా ఉంటుందని మేకర్స్ పేర్కొన్నారు. శివరాజ్‌కపూర్, జగపతి బాబు, దివ్యేందు శర్మ కీలక పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: రత్నవేలు, నిర్మాణం వృద్ధి సినిమాస్, సమర్పణ: మైత్రీమూవీమేకర్స్, సుకుమార్ రైటింగ్స్.

Printed and Published, Editor & Owned by **MOTHE RAGHU THIRUPATHI REDDY**, Printed at Hamara Warangal Printers and Graphics, # 25-8-182, Babuji Nagar, Kazipet, Warangal, Telangana - 506003. Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500 039. **Cell: 9391 544 889. PRGI No: TGTEL/25/A0314.** email: **jayabherinews@gmail.com, www.jayabheridaily.com**